APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 09 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 268 | పేజీలు : 12 | వెల : 5/-



స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
- ఇండియా కూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

2 లో..



## పెళ్లికి ముందే సంసారం!

- ఇది మోసపూరితమని చెప్పలేం!
- పరస్పర అంగీకారంతోనే జరిగినట్లు గుర్తించాల్సిందే
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

2 లో..




## పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సహకారం
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

2 లో..

# హార్మూజ్ క్లోజ్!

- సంక్షోభం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- దేశంలో 30 నుంచి 60 రోజులకే ఇంధన నిల్వలు
- కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్య క్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడా యిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో

మిగతా 2వ పేజీలో..



## హర్మూజ్ వద్ద భారత నౌకపై దాడి

- దాడిలో తీవ్రంగా దెబ్బతిన్న ఇంజన్
- ఆ సమయంలో నౌకలో 24 మంది ఉన్నట్లు సమాచారం
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

2 లో..

## వాళ్లంతా అండర్‌గ్రౌండ్‌కు!

- రహస్య ప్రదేశానికి నీట్ పేపర్ తయారీదారులు
- పరీక్ష నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు
- పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు సీక్రసీ
- అసాధారణ భద్రత మధ్య నీట్ ఎగ్జామ్‌కు ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించ బోయే రీ టెస్ట్‌ను అత్యంత పారదర్శకంగా, లీకులకు ఏమాత్రం తావులేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మునుపెన్నడూ లేని విధంగా ఒకఅసాధారణ భద్రతా వ్యూహాన్ని సిద్ధం చేశాయి. ఈసారి క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వకుండా ఉండేందుకు ఏకంగా భారత వైమానిక దళం సహాయం తీసుకోనున్నారు. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మధ్య జరిగిన

మిగతా 2వ పేజీలో..

## నాంపల్లి గ్రౌండ్‌లో చేపమందు పంపిణీ

ఏర్పాట్లను పరిశీలించిన సిపి సజ్జనార్



2 లో..

## విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

- ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు
- 9మంది కార్మికుల దుర్మరణం
- ఏడుగురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- మంటలు చెలరేగడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు
- ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..అధికారులతో ఆరా
- కొనసాగుతున్న సహాయక చర్యలు



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందారు.

2 లో..

## బొగ్గు దిగుమతులు తగ్గించే యత్నం

- బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా భారత్
- మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు
- ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు
- గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నిరంతర కృషితో పురోగతి
- కోల్ రంగంలో సంస్కరణలతో ఐదులక్షల మందికి ఉపాధి
- క్రిటికల్ మినరల్స్ కోసం అర్జెంటీనాతో ఒప్పందం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
క్రమంగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతులను తగ్గించే పనిలో ఉన్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వారం బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై ప్రధాని మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో రూ.1.89లక్షల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక

మిగతా 2వ పేజీలో..

## ఆ ఇద్దరు గుజరాత్‌కు గులాంగిరి

- మెట్రో, మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారు
- సైబరాబాద్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిపై మండిపడ్డ సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ.. గుజరాత్‌కు ఇంకెన్నాళ్లు గులాంగిరి చేస్తారని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బందని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారని ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రసంగించారు. ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు

మిగతా 2వ పేజీలో..



## ప్రజల భవిష్యత్ బాధ్యత ప్రభుత్వానిదే

- భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ
- క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ
- సిద్ధాంతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ
- సాగు,తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్న ఏపీ సీఎం చంద్రబాబు



**భీమవరం, నీలగిరివార్త :**
ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని అన్నారు. సోమవారం సిద్ధాంతంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో తాగు, సాగునీరుకి

మిగతా 2వ పేజీలో..



## పెన్షన్ డబ్బు కోసం దారుణ హత్య

- భార్యకు జీవిత ఖైదు..
- కొడుకు, కుమార్తెకు మరణశిక్ష ఖరారు
- మల్కాజిగిరి కోర్టు సంచలన తీర్పు


2 లో..



## చేపలకు చికెన్!

- ఆహారంగా చికెన్ వ్యర్థాలు
- ఏపీకి తరలిస్తున్న వ్యాపారులు
- 9 లారీలు సీజ్‌చేసిన పోలీసులు

2 లో..



## రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం

- డిప్యూటీ కలెక్టర్ రాముడాయక్ సస్పెన్షన్

2 లో..

## సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం
- రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్
- రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్ధరణ
- ఉద్యోగాల నోటిఫికేషన్లు, ఉచిత డిజిటల్ కోచింగ్
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి




**హైదరాబాద్, నీలగిరివార్త :**
ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబా సాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ.25కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్‌కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక

మిగతా 2వ పేజీలో..

## ఎబోలా వ్యాప్తిపై అప్రమత్తం

- విదేశీ ప్రయాణికుల రాకపై ప్రత్యేక నిఘా
- ఎబోలా లక్షణాలు ఉంటే గుర్తించి గాంధీకి తరలింపు
- అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర



**హైదరాబాద్, నీలగిరివార్త :**
కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. రాష్ట్రంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎమర్జన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే దేశ, విదేశీ ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమలులో ఉన్న

మిగతా 2వ పేజీలో..

## పెన్షన్ డబ్బు కోసం దారుణ హత్య

- భార్యకు జీవిత ఖైదు.. కొడుకు, కుమార్తెకు మరణశిక్ష
- మల్కాజిగిరి కోర్టు సంచలన తీర్పు

**హైదరాబాద్, నీలగిరివార్త :** పింఛను డబ్బు కోసం వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. మృతుడి భార్యకు జీవిత ఖైదు, కుమారుడు, కుమార్తెకు మరణ శిక్ష విధిస్తూ మల్కాజిగిరి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2019 ఆగస్టులో విశ్రాంత రైల్వే ఉద్యోగి కిషన్ సునార్(70)ను పింఛను డబ్బు కోసం అతని భార్య, కుమారుడు, కుమార్తె కలిసి హత్య చేసి ముక్కలుగా నరికారు. అనంతరం ఆ శరీర భాగాలను ఆరు బకెట్లలో నిల్వచేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. సుదీర్ఘ వాదనల అనంతరం సోమవారం న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మృతుడి భార్య గంగాబాయికి జీవిత ఖైదు, కుమారుడు, కుమార్తెకు ఉరి శిక్షను విధిస్తూ మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు తీర్పు ఇచ్చారు.

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు

**ఇది మోసపూరితమని చెప్పలేం! సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెళ్లికి ముందు పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాల ఆధారంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వం లేదా నడవడికను ప్రశ్నించలేమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రేమ సంబంధాలు అన్నీ వివాహానికి దారితీయవని తెలిపింది. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారంతో ఏర్పడిన ప్రేమ బంధం తర్వాత వివాహంగా మారకపోయినా, దానిని మోసం లేదా నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అలాగే, ప్రేమలో ఉన్న సమయంలో వివాహం చేసుకుంటామని భావించి శారీరక సంబంధం ఏర్పడినప్పటికీ, తర్వాత వివిధ కారణాల వల్ల పెళ్లి జరగకపోతే ప్రతి సందర్భంలోనూ అది మోసం చేసినట్లుగా భావించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడిన సమయంలో వివాహం చేసుకునే నిజమైన ఉద్దేశం ఉందా?, లేదా? అనే అంశాన్ని ఆయా కేసుల వారీగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం సూచించింది.

## చేపలకు ఆహారంగా చికెన్ వ్యర్థాలు

**ఏపికి తరలిస్తున్న 9 లారీల సీజ్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** చేపలకు ఆహారంగా ఉపయోగించేందుకు తరలిస్తున్న చికెన్ వ్యర్థాలను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు నగరంలో హెచ్ ఫాస్ట్ పోలీసుల బృందం భారీ ఆపరేషన్ చేపట్టింది. చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న 9 లారీలను సీజ్ చేసింది. 120 టన్నుల వ్యర్థాలను స్వాధీనం చేసుకుంది. ఆ వ్యర్థాలను చెరువుల్లో చేపలకు ఆహారంగా వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని రెండరింగ్ ప్లాంట్‌కు పంపాల్సిన వ్యర్థాలను మళ్లించి ఏపీలోని గుంటూరు, వినుకొండ, అద్దంకి, భీమవరంలోని చెరువులకు వీటిని తరలిస్తున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలోని రెండరింగ్ ప్లాంట్‌కు పంపాల్సిన వ్యర్థాలను దారి మళ్లించినట్లు గుర్తించారు. చికెన్ వ్యర్థాలు తిన్న చేపలు మనుషులు తింటే ఆరోగ్యానికి ప్రమాదకరమని పోలీసులు తెలిపారు.

## రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం

**డిప్యూటీ కలెక్టర్ రామునాయక్‌పై సస్పెన్షన్ వేటు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయిక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. హౌసింగ్ బోర్డు భూముల పరిశీలన సమయంలో రాము నాయిక్ చేసిన భారీ అక్రమాలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్‌లో గజం రూ.2 లక్షలకు పైగా విలువ చేసే హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయిక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు అధికారులు తేల్చారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలనలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ భూములను కాజేయడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ దందాలకు పాల్పడిన అధికారులపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ ఆస్తులను దోచుకునేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాము నాయిక్‌పై 2016 నుంచే వివిధ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** గత వారమంతా తగ్గిన బంగారం ధరలు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ వారం మొదటి రోజునే మళ్లీ ధరల్లో కోత పడింది. భారత్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ.1000 మేర తగ్గింది. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,690కు పడిపోయింది. క్రితం ముగింపుతో పోలిస్తే ధరలో రూ.1,040ల మేర కోత పడింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి కూడా రూ.950ల మేర తగ్గి రూ.1,39,050కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రూ.2.7 లక్షలుగా ఉంది.

## ఎబోలా వ్యాప్తిపై అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

స్క్రీనింగ్, సర్వైలెన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గుర్తించి, గాంధీ హాస్పిటల్‌లో ఐసోలేషన్‌లో ఉంచుతున్నామని తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు అనుమానితులను గాంధీలో ఐసోలేషన్‌లో ఉంచి, వారి సాంపిల్స్‌ను టెస్టుల కోసం పూణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించగా.. అక్కడ చేసిన టెస్టుల్లో వారి ఇద్దరికీ వైరస్ నెగిటివ్ వచ్చిందని మంత్రికి వివరించారు. సీఎంఆర్ సూచన మేరకు వారి సాంపిల్స్‌ను మరోసారి సేకరించి టెస్టుల కోసం పూణెలోని ఎన్ఐవీకి పంపించామని చెప్పారు. రెండోసారి నెగిటివ్ వస్తే, వారిని ఐసోలేషన్‌లో నుండి డిశ్చార్జ్ చేస్తామన్నారు. అనుమానిత సాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని మంత్రి సూచించారు. ఆరోగ్యశాఖకు అవసరమైన సహకారం అందించాలని సీసీఎంబీ డైరెక్టర్‌ను మంత్రి కోరారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా టెస్టింగ్ కిట్లు వచ్చాయని, టెస్టులు చేయడం ప్రారంభించామని సీసీఎంబీ డైరెక్టర్, డాక్టర్ వినయ్ నందికూరి తెలిపారు. సాంపిల్ వచ్చిన వెంటనే టెస్టులు చేసి, ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తామని ఆయన వివరించారు. విదేశాల నుంచి వచ్చే కొంత మంది ప్రయాణికులు తమకు ఇచ్చిన అడ్రస్‌లో ఉండడం లేదని అధికారులు మంత్రికి తెలిపారు.

# విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం



- ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు
- 9మంది కార్మికుల దుర్మరణం
- ఏడుగురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- మంటలు చెలరేగడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు
- ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విశాఖపట్నం, నీలగిరివార్త :**
విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీపీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

**కూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో దేశం సమస్యల్లో పడిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సహకారం
- అధికారులను ఆదేశించిన ఎస్ఈసీ



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ఫీల్డ్ స్థాయిలో విధులు నిర్వహించే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు తగిన భద్రత, సహకారం అందించాలని, అలాగే సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ పోలీస్‌లు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం అవుతుందని, కావున బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, తిరిగి వాటిని సేకరించాలని ఆయన సూచించారు.

## హార్మూజ్ క్లోజ్!

మొదటిపేజీ తరువాయి..

అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయమార్గాల కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు. యూఏఈ వంటి మంచి మిత్రులు మనకున్నారని, ఎల్పీజీ కార్గోలను నేరుగా మనకు పంపగలమని యూఏఈ నుంచి ప్రతిపాదన ఉందని, పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి దేశీయంగా స్ట్రాటజిక్ పెట్రోలియం సహా 30నుంచి60 రోజులకు సరిపడా అన్నిరకాల నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇవి 76 నుంచి 80 రోజులకు కూడా సరిపోవచ్చన్నారు.

### హార్మూజ్ వద్ద భారత నౌకపై దాడి

**దాడిలో తీవ్రంగా దెబ్బతిన్న ఇంజన్**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, భారతీయులు ప్రయాణిస్తున్న ఓ కార్గో నౌక దాడికి గురైనట్టు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి సమీపంలో ఈ దాడి జరగ్గా.. ఆ సమయంలో నౌకలో 24 మంది భారతీయులున్నారని సమాచారం. దీంతో అత్యవసర సహాయం కోసం నౌకలోని సిబ్బంది అభ్యర్థించినట్టు వార్తలు వస్తున్నాయి. పలావు దేశ జెండాతో వెళ్తున్న నౌక ఒమన్ తీరానికి దగ్గర్లో ఉన్న సమయంలో ఈ దాడి జరినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఆ నౌకలో 24 మంది భారతీయులున్నట్టు, నౌక ఇంజిన్ దెబ్బతిందని సిబ్బంది ఎస్ఓఎస్ కాల్ పంపినట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి.

## సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫైనాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్‌లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్ లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే వేదికగా ఆయన అభివర్ణించారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీ

- ఏర్పాట్లను పరిశీలించిన సిపి సజ్జనార్
- పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్



**హైదరాబాద్, నీలగిరివార్త :** చేప మందు పంపిణీ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. సీపీతో పాటు జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప మందు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో నాంపల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతున్న పరిస్థితి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భక్తుల కోసం చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా వైద్య, అగ్నిమాపక శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం 3 హెల్త్ క్యాంప్‌లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం 5 అంబులెన్సులను సిద్ధం చేశారు. అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించనున్నారు. అవసరమైతే ఉస్మానియా ఆస్పత్రికి తరలింపుకు ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో హెల్త్ టీమ్ 24 గంటలూ అప్రమత్తంగా ఉండనుంది.

## వాళ్లంతా అండర్‌గ్రౌండ్‌కు!

మొదటిపేజీ తరువాయి..

ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో క్వశ్చన్ పేపర్లను ప్రింటింగ్ ప్రెస్ నుంచి పరీక్ష కేంద్రాలకు తరలించే రవాణా సమయంలోనే లీకేజీ ముఠాలు చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి.. ప్రధానమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో సరికొత్త చర్యలు చేపడుతున్నారు. దీని ప్రకారం.. క్వశ్చన్ పేపర్లను అత్యంత సురక్షితమైన ఎయిర్‌ఫోర్స్‌విమానాలు, హెలికాప్టర్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. దీనివల్ల రవాణాలో జరిగే ఆలస్యం తగ్గడమే కాకుండా.. అనధికారిక వ్యక్తులు క్వశ్చన్ పేపర్లను తాకే అవకాశం కూడా ఉండదు. ఈసారి భద్రతను ఏ స్థాయిలో పటిష్టం చేశారంటే.. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే నిపుణులు, మోడరేటర్లు, అనువాదకులను పరీక్ష జరిగే జూన్ 21వ తేదీ వరకూ ఒక రహస్య ప్రాంతంలో పూర్తిగా నిర్బంధంలో ఉంచారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాలు లేకుండా కఠిన నిఘా ఏర్పాటు చేశారు.

## బొగ్గు దిగుమతులు తగ్గించే యత్నం

మొదటిపేజీ తరువాయి..

బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చాం అన్నారు. ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. గతంలో బొగ్గును చైనా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. అయితే ఇప్పుడు ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం అని వివరించారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నాం. ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చిస్తాం. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం. క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయించాం. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నాం అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి కోసం అనేక కీలక సంస్కరణలు అమలు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఆ ఇద్దరు గుజరాత్‌కు గులాంగిరి

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు. గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా శాంతి భద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు. గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు.

## ప్రజల భవిష్యత్ బాధ్యత ప్రభుత్వానిదే

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే బాధ్య తను మంత్రి రామానాయుడికి అప్పగించామన్నారు. ఎప్పుడు చూసినా గోదావరి జిల్లా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పంటలు పండించడంలో జిల్లాలో రైతులకు మించిన వారు లేరని కొనియాడారు. రాయలసీమ, విశాఖ జిల్లాల్లో పరిశ్రమల కోసం భూములు కావాలంటే ఇస్తారని.. ఇక్కడ మాత్రం సెంటు భూమి కూడా ఇవ్వరని అన్నారు. అక్వా రైతుల సంక్షేమం కోసం ఓ ప్రణాళిక రూపొందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రశాంతంగా ఉండే ఈ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారని.. గొడవలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజల భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని మండిపడ్డారు. గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టుకున్న రైతు గుర్తుకు రాలేదని వ్యాఖ్యానించారు. 'మీ భూమి మీద సైకో ఫొటో వేశారు. భూమి మీది.. ఫొటో సైకోది.. నిద్ర లేస్తూనే ఆయన మొహం చూడాల్సి వచ్చేది. జగన్ పిచ్చితనానికి ట్రీట్‌మెంట్ ఎక్కడ ఉందో తెలీదు. మీకేమైనా తెలిస్తే, ఆ అడ్రస్ ఆయనకు పంపుతాను' అంటూ సీఎం చంద్రబాబు సెటైరికల్ కామెంట్స్ చేశారు. రీసర్వేలో రైతులను భాగస్వాములను చేశామని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# మలక్పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గాజుల రాజేష్, ఏడి సత్యనారాయణ

### ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయతలు మరువలేనివి: లియాఫీ నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

మలక్పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ ని సోమవారం దేవరకొండ లియాఫీ నాయకుడు గాజుల రాజేష్ విద్యుత్ శాఖ ఏడి వస్కుల సత్యనారాయణలు మలక్పేటలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ వారిని ఎంతో ఆదరంగా తన ఛాంబర్లోకి ఆహ్వానించి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

**సొంత సోదరుడిలా ఆదరించారు:**

ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు గాజుల రాజేష్, వస్కుల సత్యనారాయణలు మాట్లాడుతూ... ఎస్. రాము చౌహాన్ గతంలో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ని వ్యాపారపరంగా ఎంతో ఉన్నత స్థానానికి తీసుకెళ్లారని కొనియాడారు. కేవలం ఒక అధికారిలా కాకుండా, ఏజెంట్ల పట్ల, బ్రాంచ్ సిబ్బంది పట్ల ఆయన చూపించే ప్రేమ, ఆప్యాయతలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తమను సొంత సోదరుడిలా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం ఆయన సంస్కారానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**రాము చౌహాన్ లాంటి అధికారులు అరుదు:**

రాము చౌహాన్ లాంటి నిబద్ధత, మానవత్వం కలిగిన అధికారులు చాలా అరుదుగా ఉంటారని, ఆయన ఎక్కడ పనిచేసినా ఆ బ్రాంచ్ ఉన్నతికి ఎంతో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఎల్ఐసి వ్యాపార అభివృద్ధితో పాటు, తాము కలిసి నిర్వహించిన పలు స్వచ్ఛంద సామాజిక సేవా




కార్యక్రమాలను, ఆ తీపి గుర్తులను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఇంతటి మంచితనం కలిగిన వ్యక్తిని సోమవారం కలవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.?ఈ మర్యాదపూర్వక సమావేశంలో వీరితో పాటు ముసిని అంజన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్‌కు వినతి

**దేవరకొండ నీలగిరి వార్త**

తమకు నివాసం ఉండటానికి స్వంత ఇల్లు లేదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ నల్గొండ జిల్లా దేవరకొండ మండలం గాంధీనగర్‌కు చెందిన చేరిపల్లి భార్గవి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా బాధితురాలు భార్గవి (భర్త గోవర్ధన్) మాట్లాడుతూ, తాము గత కొంతకాలంగా గాంధీనగర్ పరిధిలో అద్దె ఇంట్లో నివసిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దేవరకొండ మండలం గాని, నల్గొండ జిల్లాలో గాని తమకు ఎలాంటి స్వంత ఇల్లు లేదని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.?తమ నిరుపేద పరిస్థితిని పరిశీలించి, మానవతా దృక్పథంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక ఇల్లు మంజూరు చేయాలని ఆమె జిల్లా ఉన్నతాధికారులను వేడుకున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు స్వయంగా కలిసి దరఖాస్తును అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు.




# ఏడేళ్ల సేవలకు ఘన వీడ్కోలు. నూతన కార్యదర్శికి ఆత్మీయ స్వాగతం

### కలకోవగ్రామంలోఘనంగా పంచాయతీకార్యదర్శుల సన్మాన సభ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 08**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో సోమవారం గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి అధ్యక్షతన నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సన్మాన సభ ఘనంగా జరిగింది.గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గత ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన దొంగరి సైదులు,కి గ్రామప్రజలు ,ప్రజాప్రతినిధులు,పాలకవర్గ సభ్యులు ఘనవీడ్కోలు పలుకుతూ సన్మానించారు. అదే సమయంలో నూతనంగా గ్రామ పంచాయతీకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కిన్నెర వీరబాబు,కి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, దొంగరి సైదులు,తన సేవాకాలంలో గ్రామాభివృద్ధి,పారిశుద్ధ్యం,సంక్షేమపథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంలో విశేష కృషి చేశారని కొనియాడారు.ప్రజలకు, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,పంచాయతీ పరిపాలనను పారదర్శకంగా నిర్వహించారని ప్రశంసించారు. ఆయనసేవలు గ్రామప్రజల మన్ననలు పొందాయనిే ఎర్కొన్నారు .అనంతరం దొంగరి సైదులు, కి శాలువా కప్పి,పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. గ్రామంతో తనకు ఏర్పడిన అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకుంటూ, సహకరించిన ప్రజలకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే కార్యక్రమంలో నూతన కార్యదర్శి కిన్నెర వీరబాబు,కి శాలువాతో సన్మానం చేసి,గ్రామ ప్రజలు,పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారంతో మరింత సమర్థవంతంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, వార్డుసభ్యులు,అమరగాని వీరబాబు,పాతకోట్ల రమణ, తిప్పని నవ్య,మండవ చంద్రమ్మ, పనస లింగయ్య,మామిడి నాగేంద్రబాబు,చిర్రా వెంకటేశ్వర్లు, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ పనస లక్ష్మి శంకర్, మాజీప్రజా ప్రతినిధులు, చిర్రా శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు,గ్రామపెద్దలు, నాగార్జున నరసింహచారి,కాసాని ముత్తయ్య, బుర్రి బాబు, బెల్లంకొండ మోహన్ రావు, ముదిగొండ శ్రీను, కొంపెల్లి అయ్యన్న,ముదిగొండ వీరభద్రం,పనస అంజయ్య,బందు శ్రీను,మండవ





జ్యోతిబాబు,గుండు భద్రమ్మ, సైదమ్మ, ఈ.వీ.కే.కుంభజడ పద్మ,ఆశావర్కర్లు, కందుకూరి మరియమ్మ, దొంతగాని నాగమణి, యువకులు,మహిళలు,వివిధ సంఘాలనాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామప్రజలుఅధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.సభ అనంతరం కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ఆకతాయిలపై కఠిన చర్యలు

### కోదాడ పట్టణ ఎస్సై మల్సూర్ హెచ్చరిక..

### వార్డుల సమస్యల పరిష్కారానికే వార్డు సభలు.

### కౌన్సిలర్ నేహానాజ్.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 08**

మునగాల:?కోదాడ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కోదాడ పట్టణ ఎస్సై మల్సూర్ హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 26వ వార్డులో జరిగిన వార్డు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

?వార్డుల్లో రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు సంచరించినా, ఆకతాయిలు అల్లర్లు సృష్టించినా పౌరులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, కాలనీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగకుండా వార్డు ప్రజలు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.కౌన్సిలర్ నేహా నాజ్ మాట్లాడుతూ వార్డు పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికే ఈ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి జాగ్రత్త వహించాలన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ షమ్మీ, బాగ్దాద్, మజాహార్ బాబా షర్ఫుద్దీన్, ఆర్ పి జాన్ బేగం మహిళా సంఘాల సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి:

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో ప్రజావాణి

### హాజరైన ఆర్డీఓ పద్మప్రియ.. 21 వినతుల స్వీకరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుండి స్వయంగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించి ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.స్థానిక ఆర్డీఓ శ్రీమతి పద్మప్రియ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, కలెక్టర్ ఆదేశాల ప్రకారం అందిన వినతులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 21 పిటిషన్లు నమోదయ్యాయి.భూ సమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలపై ఎమ్మార్వో విభాగానికి అత్యధికంగా 14 అర్జీలు వచ్చాయి.? ఆర్డీఓ పరిధిలోని సమస్యలపై 4 వినతులు వచ్చాయి.?పట్టణ పరిధిలోని డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై మున్సిపాలిటీ విభాగానికి 2 అర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



# నర్సింహాపురం గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఓ" ను కలిసిన దొడ్డి కొమరయ్య సినిమా టీం సభ్యులు

### దొడ్డి కొమరయ్య మూవీ తెలంగాణ అమరవీరుల త్యాగాలను గొప్పతనాన్ని వివరించే చిత్రం -గ్రామసర్పంచ్

### డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 08**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా టీం, సోమవారం,నరసింహాపురం,గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈసందర్భంగా దొడ్డి కొమరయ్య సినిమా దర్శకులు ఎం సేనాపతి మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య సినిమాని 1000 మంది ప్రజల భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని అన్నారు. పదివేల రూపాయల పెట్టుబడి పెట్టే స్తోమత ఉన్న వారిని ప్రతి జిల్లా నుండి 26 మంది సహనిర్మాతలుగా తీసుకొని దొడ్డి కొమరయ్య సినిమాని నిర్మిస్తామని తద్వారా తెలంగాణ చరిత్రను నేటి తరానికి, ముందుతరాలకి తెలియజేయడం మాలక్ష్యం అని వేమూరి సత్యనారాయణ,కు వివరించడం జరిగింది,ముందుగా సర్పంచ్ సత్యనారాయణ ను దొడ్డి కొమురయ్య టీం శాలువాతో సన్మానించారు.అనంతరం






గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలతో దొడ్డి కొమరయ్య సినిమాని నిర్మించి తెలంగాణ వీరులను ప్రపంచానికి పరిచయం చేయడం మంచి సంకల్పమని ప్రస్తుతం మరియు రాబోయే తరాలకు ఇలాంటి. పోరాటయోధులను.అమరుల త్యాగాలు వారి గొప్పతనాన్ని. అందరికీ తెలిసేలా,సబ్బండ వర్గాల ప్రజల,భాగస్వామ్యంచే చిత్రం నిర్మించి అందరినీ కలుపుకొని తీయడం మంచి పరిణామంఅని.అందుకే తాను కూడా పదివేల రూపాయల పెట్టుబడితో దొడ్డి కొమరయ్య సినిమాకి సహనిర్మాతగా చేరుతున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో దొడ్డి కొమరయ్య, సినిమా సహనిర్మాతలు సేకు శ్రీనివాసరావు, రావూరి భవాని, ఎం అన్నపూర్ణ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 17వ వార్డులో వార్డు సభ

### పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా సోమవారం 17వ వార్డుల్లో ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల నిర్వహణలో భాగంగా సంతోష్ మాత, సంజయ్ కాలనీ లో వార్డు సభ ఏర్పాటు చేయనైనది ఇట్టి సమావేశంలో ఎస్ డబ్ల్యూ ఎం నియామకాల 2026 గురించి, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుభ్రత, వర్షాకాల సంసిద్ధత, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, గురించి వార్డ్ ఆఫీసర్ పి నామ ప్రజలకు తెలియజేశారు, వార్డు ప్రజలు తమ సమస్యలను వాడు సభలో అధికారుల, ప్రజా ప్రతినిధుల, దృష్టికి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పొట్ట మధు , కో- ఆప్షన్ నెంబర్ వైయస్ సిపోరమ్మ కరుణాకర్, మున్సిపల్ అధికారి జి రాకేష్ కుమార్ వార్డ్ ఆఫీసర్ పి నామ, ఆర్ పి షామా పర్వీన్, అంగన్వాడి టీచర్ బాలమణి, వివిధ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,



## గ్రామసభల ద్వారానే గ్రామాల అభివృద్ధి''డిప్యూటీ సీఈవో బి శిరీష''

### గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి"సర్పంచ్ ఆరె సురేందర్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జూన్ 08**

మునగాల:గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో డి శిరీష మహాలక్ష్మి, లు అన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం మండల పరిధిలోని మాధవరం, గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభల్లో ప్రత్యేక అధికారులుగా పాల్గొని మాట్లాడారు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని గ్రామ పాలకులకు సూచించారు, గ్రామసభలో గ్రామస్తులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు అదేవిదంగా గ్రామ సభలలో వివిధ శాఖల అధికారులు పాల్గొని అభివృద్ధి ప్రణాళికల వివరాలు తెలియజేశారు గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువస్తే అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు, ప్రజల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు రానున్న వర్షాకాలానికి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ పాలకవర్గం,కార్యదర్శి, సిబ్బంది ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు, ఈకార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు డి శిరీష, మహాలక్ష్మి , మిషన్ భగీరథ డి ఈ అనిల్ కుమార్, సీఐ రామకృష్ణారెడ్డి, ఏపీఓ యు శైలజ, ఏ ఈ ఓ సునీత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్ రామారావు, ఉపసర్పంచ్ ఆరే చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అక్షిత,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి,ఆయా శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 12 వ వార్డులో వార్డు సభ

### మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

### ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా సోమవారం 12 వ ,వార్డుల్లో ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల నిర్వహణలో భాగంగా 12 వ, వార్డు సభ ఏర్పాటు చేయనైనది ఇట్టి సమావేశంలో ఎస్ డబ్ల్యూ ఎం నియామకాల 2026 గురించి, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుభ్రత, వర్షాకాల సంసిద్ధత, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, గురించి వార్డ్ ఆఫీసర్ జాంగిర్ ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం వార్డు సభల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వార్డు ప్రజలు తమ సమస్యలను వార్డు సభలో అధికారుల, ప్రజా ప్రతినిధుల, దృష్టికి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో 12 వ, వార్డు కౌన్సిలర్ బిజిలి అంకులమ్మ యాదయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్, వార్డ్ ఆఫీసర్ జాంగిర్ , ఆర్ పి. శ్రావణి , వివిధ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## లయన్ నీల బుచ్చయ్య దంపతులను సన్మానించిన లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సీనియర్ సభ్యులు, క్లబ్ స్థాపనలో అభివృద్ధిలో ముఖ్య పాత్రధారి, దేవరకొండ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, పట్టణ ఆర్య వైశ్య సంఘ ఉపాధ్యక్షులు, అయ్యప్ప స్వామి దేవాలయము, గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాల యం, షిరిడి సాయి దేవాలయము, వాసవి కళ్యాణ మండపము, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ముఖ్య సలహాదారులు శ్రేయోభిలాషి, అందరికీ సహాయం చేసే మంచి మనసున్న మహారాజు, నీలా బుచ్చయ్య చంద్రకళ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ నీల బుచ్చయ్య దంపతులు మీరు నిండా నూరేళ్ళు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఇదేవిధంగా నలుగురికి సహాయం చేస్తూ సంతోషంగా నూరేళ్లు ఇలాంటి పెళ్లి రోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ నల్లమాద నారాయణరెడ్డి , సెక్రెటరీ లయన్ లకుమారపు మల్లయ్య ,ట్రెజరర్ లయన్ కొండూరు ఆంజనేయులు , జోన్ చైర్మన్ వనం శ్రీనివాసులు, లయన్స్ కుంచకూరి లక్ష్మణ్, కర్నాటి గోవర్ధన్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, సముద్రాల ప్రభాకర్,డాక్టర్ పిజె సామ్సన్, రాజు, ఎన్ ఎన్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడిలా పేరుతో నగదు వసూలు చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పోలీస్ స్టేషన్ కు చెందిన కేసులో బాధితుల వద్ద డబ్బులు తీసుకొని చీటింగ్ చేసిన కేసులో ఎండి ఫయాజుద్దీన్ అనే వ్యక్తికి దేవరకొండ అదనపు ప్రథమ శ్రేణి న్యాయస్థానం 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000/- రూపాయల జరిమానా విధించనైనది, అదేవిధంగా జియా ఉల్ హక్ అనే వ్యక్తికి 1 నెల జైలు శిక్ష మరియు 500/- లు జరిమానా విధించడం జరిగింది. ఈ కేసు లో నేరస్థులకు శిక్ష పడేవిధంగా ఏపీపీ రూపాంజలి, సంతోష్ కుమార్ లు, కోర్టు కానిస్టేబుల్స్ కె. రమేష్ , పి.నాగమణి, కృషి చేసినారని దేవరకొండ సి. ఐ. పి. వెంకటరెడ్డి తెలిపారు.

## వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే : నిశ్శబ్ద లక్షణాల నుంచి స్కార్లెస్ చికిత్స వరకు డా. సుబోధ్ రాజు..

### డైరెక్టర్ హెచ్ వో డి, న్యూరోసర్జరీ, ఏ ఐ జి హాస్పిటల్స్ గ్రూప్..



**గచ్చిబౌలి నీలగిరి వార్త ..**

ప్రతి సంవత్సరం జూన్ 8వ తేదీన నిర్వహించే వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది మెదడు కట్టుకు ప్రారంభ గుర్తింపు, సకాలంలో రోగనిర్ధారణ మరియు అధునాతన చికిత్స అత్యంత కీలకం.భారతదేశంలో మెదడు మరియు సెంట్రల్ నెర్వస్ సిస్టమ్ ట్యూమర్ల భారం క్రమంగా పెరుగుతోంది. గ్లోబో కాన్ 2022 అంచనాల ప్రకారం, భారతదేశంలో 32,000కి పైగా కొత్త మెదడు, సి ఎన్ ఎస్ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి మరియు సుమారు 28,000 మరణాలు సంభవించాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలో మొత్తం క్యాన్సర్ భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల అవగాహన మరియు ప్రత్యేక చికిత్సకు ప్రాప్యత మరింత ముఖ్యం అవుతోంది.మెదడు ట్యూమర్లు అన్ని వయసుల వారినీ ప్రభావితం చేయవచ్చు. అవి సౌమ్య (బెనైన్) లేదా ప్రాణాంతక (మాలిగ్నెంట్) కావచ్చు, నెమ్మదిగా పెరిగేవి లేదా వేగంగా వ్యాపించేవి కావచ్చు. కానీ సౌమ్య ట్యూమర్ కూడా మెదడులోని కీలక ప్రాంతాలపై ఒత్తిడి చేస్తే ప్రమాదకరం కావచ్చు.ప్రధాన సవాలు ప్రారంభ లక్షణాలు తరచుగా స్ట్రెస్, మైగ్రేన్, వయసు సంబంధిత సమస్యలు లేదా జీవనశైలి వల్ల వచ్చే అలసటగా తప్పుగా భావించి విస్మరించబడతాయి.ఎప్పుడూ విస్మరించకూడని రెడ్ ఫ్లాగ్స్ (హెచ్చరిక సంకేతాలు) కొత్తగా వచ్చి, నిరంతరం ఉండి, క్రమంగా తీవ్రతరం అయ్యే తలనొప్పి (ముఖ్యంగా ఉదయం ఎక్కువగా ఉంటే)పెద్దవారిలో మొదటిసారి వచ్చే సీజ్ (మూర్ఛ) కారణం లేని పదేపదే వాంతులు మసక దృష్టి లేదా డబుల్ విజన్ వినికిడి నష్టం, సమతుల్యత లోపం మాట్లాడటం లో తత్తర, జ్ఞాపక సమస్యలు వ్యక్తిత్వ మార్పులు, కారణం లేని మగతలిముఖ్యం గా భయపడకూడదు, కానీ ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలి. ఆధునిక లిఎం ఆర్ ఐ మరియు సి టి స్కానింగ్‌లు మెదడులోని సమస్యలను త్వరగా గుర్తించి సరైన చికిత్స మార్గం నిర్ణయించడంలో సహాయపడతాయి.ఆశాకిరణం:మెదడు ట్యూమర్ చికిత్సలో భారీ మార్పులు వచ్చాయి. గతంలో ప్రజల క్రానియోటమీ (పుర్రె తెరవడం) గురించి భయపడేవారు. ఇప్పుడు న్యూరోసర్జరీ చాలా ఖచ్చితమైనది, కనీస ఇన్వేసివ్‌లి మరియు వ్యక్తిగతీకరించినది. ట్యూమర్ రకం, పరిమాణం మరియు స్థానం బట్టి మైక్రోసర్జరీ, ఎండోస్కోపిక్ సర్జరీ, ఇమేజ్-గైడెడ్ నావిగేషన్, ఫోకస్డ్ రేడియేషన్ వంటిలి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ప్రధాన పురోగతి: జాప్ ఎక్స్ న్యూరో రేడియో సర్జరీ వంటి స్టీరియోటాక్టిక్ న్యూరో-రేడియోసర్జరీ. ఇది ఎలాంటి కోత లేకుండా, పుర్రె తెరవకుండా, సబ్-మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో ట్యూమర్‌పై ఫోకస్డ్ రేడియేషన్ అందిస్తుంది. ఎంపిక చేసుకున్న రోగులకు డే-కేర్ చికిత్స, త్వరగా కోలుకోవడం సాధ్యమవుతుంది.ఈ వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందేశం లక్షణాలను త్వరగా గుర్తించండి, నిపుణుల సలహా తీసుకోండి. ఆధునిక సాంకేతికత మెదడు ట్యూమర్ చికిత్సను సురక్షితం, ఖచ్చితం మరియు తక్కువ బాధాకరంగా చేస్తోంది

## కాంగ్రెస్ ప్రభుత్వంలో భూపాలపల్లి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు..

### జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా "హస్త" వ్యస్తం గా ఉది.

### సింగరేణి వారసత్వ ఉద్యోగాలు అటకెక్కాయి...

### రేవంత్ రెడ్డి హైడ్రాకీ హిట్లర్ ఆదర్శం అనడం సిగ్గు చేటు..

### ఇండస్ట్రీయల్ పార్క్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ శిలాఫలకాలకే పరిమితమా...?

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 8,**

**( ప్రజాక్రాంతి )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విలేకర్లతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడిచింది .రెండున్నర సంవత్సరాలుగా గెలిచిన నాయకులు జిల్లా అభివృద్ధిని మర్చిపోయారు. గెలిచిన ఎమ్మెల్యే, ఈ జిల్లా నుండి రాష్ట్రాన్నికి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారు వ్యక్తిగత అభివృద్ధి తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇంక్లైన్ వరకు మరియు అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణాకాలని వరకు మంజూరు చేసిన నిధులను అప్పలంగా ఆయన సొంత ఊరికి పట్టుకెళ్లారు. ఇప్పటి వరకు కొత్త



నిధులు రాలేదు. సింగరేణి డిస్మిస్ కార్మికులను విధులోకి తీసుకోకుండా వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడుతున్నారు. ఎంక్వయిరీ పేరుతో వారి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి నిసిగ్గుగా హైడ్రాకు ఆదర్శం హిట్లర్ అనిచెప్పడం దుర్మార్గం. హైడ్రా పేరుతో కూల్చివేతలు మొదలుపెట్టి పేద ప్రజలను నడి రోడ్డుపై పడేలా చేసిన రేవంత్ రెడ్డికి వాళ్ళ ఊసురు కొట్టుకుంటుంది అని హెచ్చరించారు. అదే విధంగా దేవాలయం పై కాంగ్రెస్ నాయకుల రాజకీయం ఏంది అని ప్రశ్నించారు. హైకోర్టు క్లియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ ఆలయ నిర్మాణ పనులు అడ్డుకోవడం నిజంగా సిగ్గుమాలిన పని అని అన్నారు. అధికారుల మరియు స్థానిక ప్రజాప్రతినిది నిర్వహణ లోపం వల్ల జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా హస్తవ్యస్తంగా మారిందన్నారు.


# మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి..

### బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సీట్ల కేటాయింపును నిలిపివేయాలి..

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ పర్లపెల్లి నాగరాజు..

**జమ్మికుంట, ప్రజాక్రాంతి జూన్ 8...**

జమ్మికుంటలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనలు, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, 2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద సీట్ల కేటాయింపును నిలిపివేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ప్రభుత్వం కల్పించాల్సిన పుస్తకాలు, బ్యాగులు తదితర సౌకర్యాలు అందించకుండా వారి తల్లిదండ్రుల నుంచే డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.గత ఏడాది నవంబర్ 4న పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు యాజమాన్య వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సామాజిక సంక్షేమ, బాలల సంక్షేమ శాఖ అధికారులు విచారణ నిర్వహించినట్లు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక బాలికపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు.ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోలేదని నాగరాజు, ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వెంటనే విచారణ చేపట్టి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కొత్త సీట్ల కేటాయింపును నిలిపివేయాలని కలెక్టర్‌ను కోరారు...



# శ్రీ బి,ఏ,ఎం డిగ్రీ కళాశాలలో నూతన కోర్స్ మైక్రో బయాలజీ,కెమిస్ట్రీ,న్యూట్రిషన్ అండ్ డైటిక్స్,ప్రారంభం

శ్రీ బి,ఏ,ఏం కళాశాల పూర్వ విద్యార్థి,ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అకాడమీషియన్ అవార్డు గ్రహీత డాక్టర్ ప్రభాకర్ మరియు కాంగ్రెస్ యువ నాయకులు దేవగిరి నవీన్,శ్రీను నాయక్ చేతుల మీదుగా కరపత్రం విడుదల

భవిష్యత్తులో న్యూట్రిషన్,మైక్రోబయాలజీ కోర్స్ లకు కు మంచి డిమాండ్

ఆరోగ్యకరమైన జీవితానికి సరైన న్యూట్రిషన్ (పోషణ) చాలా ముఖ్యం.

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

స్థానిక షాద్నగర్ పట్టణ కేంద్రంలో శ్రీ,బి,ఏ,ఎం డిగ్రీ కళాశాలలో 2026-27 సంవత్సరానికి గాను బిఎస్సి లో నూతన కోర్స్ మైక్రో బయాలజీ,కెమిస్ట్రీ,న్యూట్రిషన్ మరియు డైటిక్స్,ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కోర్సు కు సంబంధించిన కరపత్ర విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ బి,ఏ,ఎం,డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ ప్రభాకర్ సంగెమ్ పీహెచ్డీ మరియు పరిశోధన శాస్త్రవేత్త మాట్లాడుతూ న్యూట్రిషన్ కోర్స్ మీద అవగాహన వల్ల రోగనిరోధక శక్తిని పెంచు కోవడం,దీర్ఘకాలిక వ్యాధుల




మధుమేహం,గుండె జబ్బులు వంటివి ప్రమాదాన్ని ముందే నివారించవచ్చని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు దేవగిరి నవీన్ కుమార్, బి,ఏ,ఏం కళాశాల పూర్వ విద్యార్థి శ్రీను నాయక్,గణేష్ నాయక్,వెంకటేష్,మరియు ప్రముఖ వ్యాపారవేత్త ఎలుకుర్తి నారాయణ , సామాజిక కార్యకర్త నీల రవీందర్,మరియు యాజమాన్యం, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, కృష్ణ అరెస్టు పట్ల ఖండన..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని సోమ వారం రోజు ఉదయం ఎం.సి.పి.ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ నడిగడ్డ తాండ లోని తన ఇంటి వద్ద ముందస్తు పేరుతో మియాపూర్ పోలీసులు అరెస్టు చేయడాన్ని, సిపిఎం శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణ ని శాంతినగర్ లోని తన ఇంటి వద్ద నుండి చందనగర్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధికి తరలించడాన్నీ ఎం.సి.పి.ఐ (యు) హైదరాబాద్ నగర్ గ్రేటర్ కమిటీ నాయకులు మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, వై. రాంబాబు తీవ్రంగా ఖండించారు. శేర్లింగంపల్లి మండల పరిధిలోని అనేక ప్రయాస సమస్యల మీద పోరాటాల నిర్వహిస్తున్న వామపక్ష కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుషత్వాన్ని చాటడం హేమమైన చర్యగా భావించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజా ప్రభుత్వమైతే ప్రజల కోసం పోరాడే వారిపై ఇలాంటి అరెస్టు కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సభబని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ కృషి చేస్తున్నారు. ఇతను సోమ వారం రోజు మియాపూర్ లో జరుగు ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి ప్రభుత్వం దృష్టిని ఎక్కడ ఆకర్షిస్తాడో అన్న అక్కసుతోనే అరెస్టు చేశారని ఎం.సి.పి.ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ అభిప్రాయపడుతూ, దశరథ్ నాయక్, కృష్ణ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా 'సరాపు రమేష్ కుమార్' నియామకం

**నీలగిరి వార్త ప్రతినిదిషాద్ నగర్**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా సరాపు రమేష్ కుమార్‌ను నియమించారు. సోమవారం నాడు హైదరాబాద్, చింతల్‌బస్తీలోని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా చేతుల మీదుగా రమేష్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

?ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడుతూ, సమాజంలో నిబద్ధతతో పనిచేసే వారికి పదవులు అవే వస్తాయని, రమేష్ కుమార్ సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించామని పేర్కొన్నారు.?బాధ్యతాయుతంగా పనిచేస్తా: సరాపు రమేష్ కుమార్?నియామక పత్రం అందుకున్న అనంతరం సరాపు రమేష్ కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవికి పూర్తి వన్నె ెచ్చేలా, మహాసభ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.?గతంలో తాను చేపట్టిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు:?రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా: గతంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చామని తెలిపారు.?షాద్‌గర్ పట్టణ అధ్యక్షులుగా: షాద్‌గర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో దేవాలయ అభివృద్ధి పనులు చేపట్టి, చిరస్థాయిగా నిలిచిపోయేలా చేశామని పేర్కొన్నారు.?సావనీర్ రూపకల్పన: షాద్నగర్ నియోజకవర్గ పరిధిలోని ఆర్యవైశ్యుల జనాభా పట్టికతో కూడిన ప్రత్యేక 'సావనీర్' పుస్తకాన్ని తయారు చేయడంతో పాటు, ఎన్నో అభివృద్ధి



కార్యక్రమాలను విజయవంతంగా ని ం ్ వ ఎ ి ా ం చ ా వ ు ని వివరించారు.?కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ నియామక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉప్పల్ భగాయత్ చైర్మన్ పి. ఆనందబాబు, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిలకంటి కిరణ్ కుమార్, బిక్కుమల్ల శ్రీనివాస్, బస్సు మహేష్, బాదం సుధాకర్, బండారు గుబ్బ శ్రీనివాసులు, గుబ్బ సురేష్, కల్వకూరి వెంకటేష్ తదితర సంఘ నాయకులు, ప్రముఖులు పాల్గొని నూతన చైర్మన్ రమేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## యావపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన

# గ్రామ సర్పంచ్. శివ నీల లక్ష్మణ్

## ప్రత్యేక అధికారి ఎంపీడీవో అనురాధ పాల్గొన్నారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని యావపూర్ గ్రామ సర్పంచ్ మంగలి శివనీలలక్ష్మణ్ అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు.ఎంపీడీఓ అనురాధ హాజరై వర్షాకాల సన్నద్ధత,సురక్షిత త్రాగునీటి సరఫరా,ఘన వ్యర్థాల నిర్వహణ,జల సంరక్షణ, మొక్కల పెంపకం, వంటి కార్యక్రమంపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుని పరిశుభ్రతను పాటించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణలు జరుగుతున్నందున ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని అధికారులు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి కుటుంబం కనీసం 6 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మిప్రవీణ్, నవాబుపేట మండలం సబ్ ఇన్స్పెక్టర్ గిరి,లైన్ ఇన్స్ స్పెక్టర్ కుర్మరెడ్డి,పంచాయతీ కార్యదర్శి కిషన్ రెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# మూలమడ గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో గాయపడిన వాటర్ మ్యాన్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## మహేశ్వరం శాసనసభ్యులు మాజీ మంత్రి. సబితా ఇంద్రారెడ్డి









గాయపడిన వాటర్ మ్యాన్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

మహేశ్వరం శాసనసభ్యులు మాజీ మంత్రి. సబితా ఇంద్రారెడ్డి

వికారాబాద్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్. శుభప్రద పటేల్

నవాబుపేట్ మండల అధ్యక్షులు. అంతమొల్ల దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

గత వారం రోజుల క్రితం మూలమడ గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన. వాటర్ మ్యాన్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే. సబితా ఇంద్రారెడ్డి. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వారు మాట్లాడుతూ. గ్రామంలో నీళ్లు రావడంలేదని సాకుతో వాటర్ మ్యాన్ కిష్టయ్యను అడ్డగించి గొడవ తీసుకోవడం జరిగిందని గొడవలు వద్దు గ్రామ సర్పంచ్ తో మాట్లాడి గ్రామానికి నీళ్లు వదిలే విధంగా చూస్తారని బతిమిలాడిన వినకుండా కిష్టయ్య వారి భార్య కోడలు కుమారుడిపై కర్రలతో వాటర్ వదిలే పాన దాడి చేసి కొట్టడం జరిగిందని దానిపై నవాబుపేట మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఘర్షణ పై కేసులు నమోదు చేసి జైలుకు పంపించిన వారిలో కొంతమందికి సంబంధం లేకుండా నే కేసులుచేయించడం జరిగింది. అని అన్నారు దీనిపైన న్యాయపరమైన విచారణ చేయించి వారిని విడిచే విధంగా చర్యలు చేపడతామని మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. దాడి చేసిన ఆయుధాలను తీసుకోకుండా వెళ్లడంపై పోలీసులతో మాట్లాడారు.

గ్రామంలో జైల్లో ఉన్న వారి కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి వారికి ధైర్యం చెప్పారు మీ కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. అదే విధంగా మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డితో మాట్లాడి ఎలాంటి ఘర్షణలు చేసిన భయపడకుండా ఉండాలని మీరు మరలా త్వరగా కోలుకొని గ్రామానికి సేవ చేసే విధంగా ఉండాలని మీ పైన జరిగిన దాడిని ఖండిస్తూ న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ. సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, శుభప్రద పటేల్, మహేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, శాంతుకుమార్, మేక చంద్రశేఖర్ రెడ్డి, మూలమడ ఉపసర్పంచ్ శ్రీనివాస్, బి.నరేందర్ రెడ్డి, పురుషోత్తం చారి, వినోద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 8, నీలగిరి వార్త )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగాసోమవారం గ్రామ సర్పంచ్ సరిత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవీంద్రనాథ్, డిప్యూటీ తహసీల్దార్ యూసఫ్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్పందనతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా గ్రామంలోని పలు సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వీధి విద్యుత్ దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా అందించాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు తేజస్విని, శ్రీజ, మనక్క, దేవిక, శ్రావణి, ఆర్ ఐ రఘు, జిపిఓ రఘు, లైన్ ఇన్స్పెక్టర్ సదానందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సదయ్య, అంగన్వాడి టీచర్లు శ్రీకళ, సుచరిత, ఆశ వర్కర్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్క తల గ్రామంలో పారిశుద్ధంపై నిరంతరం కృషి చేస్తాం

వచ్చే వర్షాకాలంలో గ్రామంలో సానిటైజర్ దోమల మందు నివారణను చేపడతామని

గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తాం

ప్రత్యేక అధికారి ఎంపీవో విజయ్ కుమార్

ఆర్కతల గ్రామ సభలో పాల్గొన్న ఎంపీఓ

ఆర్క తల గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని నవాబుపేట్ ఎంపీవో విజయ్ కుమార్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో సర్పంచ్ గంజాయి రేణుకరాములు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభ ప్రత్యేక అధికారిగా విజయ్ కుమార్ హాజరై గ్రామ అభివృద్ధి,పారిశుద్ధ్యం,విద్య,మౌలిక సదుపాయాలు,ఓటరు జాబితా సవరణలో పారదర్శకత తదితర అంశాలపై గ్రామ సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలన్నారు. పైపులైన్లకు మరమ్మతులు, నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. అదేవిధంగా సర్పంచ్ గంజాయి రేణుకరాములు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సరఫరా, మౌలిక వసతులు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ






# తెలంగాణ రాష్ట్ర డీజీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

డీజీపీ సి. వి ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, వారి తనయుడు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ ఎమ్. రవికుమార్ యాదవ్ వారిని శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మార్చి నెల జీతం విడుదల చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం

**నీలగిరి వార్త ఆసిఫాబాద్ 08 జూన్ 2026**

ఆసిఫాబాద్ సామాజిక సంక్షేమ గురుకుల పట్టభద్ర కళాశాలకు చెందిన పార్ట్‌టైం అధ్యాపకులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, మార్చి నెలకు సంబంధించి తమకు కేవలం 13 రోజుల జీతం మాత్రమే చెల్లించారని, మిగిలిన 18 రోజుల జీతం ఇప్పటివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సామాజిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సంఘం ప్రధాన కార్యాలయం మార్చి నెలకు పూర్తి వేతనం చెల్లించాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఆ ఆదేశాల గృహ పర్యవేక్షకుల విధులు, విద్యార్థుల తోడు విధులు, రాత్రి బస విధులు, విద్యార్థుల పర్యవేక్షణ, సంరక్షకుల విధులు వంటి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ పూర్తి వేతనం అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.అందువల్ల మార్చి నెలకు సంబంధించిన మిగిలిన 18 రోజుల జీతాన్ని వెంటనే విడుదల చేసి, పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.



# ధరల పెరుగుదలను నిరసిస్తూ రేపు కలెక్టరేట్ ముందు సిపిఐ ఆందోళన

## -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ

-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు నీలగిరి వార్త జూన్ 08**

కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి నేటి వరకు పెరిగిన అధిక ధరల కారణంగా సామాన్య ప్రజల బతుకు భారంగా మారిందని అందుకు నిరసనగా రేపు సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తెలిపారు.సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయినప్పటి నుండి నేటి వరకు పెట్రోల్,డిజిల్,గ్యాస్,పప్పు,ఉప్పు,వంట నూనె లతో పాటు అనేక నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరిచారన్నారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ,ఆదాని ల ఆస్తులు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయి అన్నారు. కార్పొరేట్ శక్తులు తీసుకున్న కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసి వాటిని భర్తీ చేయటానికి నీరు పేద కష్టజీవుల చెమట నుండి వచ్చిన రూపాయిని అధిక ధరల పేరుతో నరేంద్ర మోడీ దోచుకుంటున్నాడని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రధాని అయినా మొదట్లో 77 రూపాయలు ఉన్న లీటర్ పెట్రోల్ నేడు 111 రూపాయలు అయిందని.వంట గ్యాస్ 410 నుండి నేడు 1240 కి చేరిందని, శ్రమ చేసుకొని బతికే ప్రజలకు ఆదాయం పెరగకుండా కేవలం నిత్యావసర వస్తువుల ధరలు మాత్రమే



పెరగటం అంటే ఈ దేశంలో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితికి నరేంద్ర మోడీ తీసుకువచ్చాడని మండిపడ్డారు.ప్రధాన మంత్రి మిత్రులు అయినా అంబానీ,ఆదాని లాంటి అనేక మంది కార్పొరేట్లకి లాభాలు తెచ్చి పెట్టడమే మోడీ కర్తవ్యం గా పని చేయటాన్ని వ్యతిరేకిస్తూ పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్,నూనె,పప్పు, ఉప్పు లాంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలని తక్షణమే తగ్గించి సామాన్యునికి అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ రేపు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గ్రామంలో వాతావరణ మార్పులపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధతను పాటించాలి

ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల యాదవ్

ఎల్లకొండ గ్రామంలో గ్రామసభ సమావేశం నిర్వహించిన

ప్రత్యేకధికారిగా వ్యవసాయ అధికారి జ్యోతి

**నిలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది నవాబ్ పేట్ మండలం**

ఎల్లకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయాధికారి జ్యోతి హాజరై గ్రామాభివృద్ధి, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై గ్రామస్తులతో చర్చించారు. గ్రామంలోని రహదారుల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సమస్యల పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సిసి కెమెరాలు ఎస్సి కాలనిలో బోర్, ఐమాక్స్ లైట్స్ వంటి అంశాలపై గ్రామసభలో చర్చ జరిగింది.వ్యవసాయాధికారి జ్యోతి రైతులకు ప్రభుత్వ పథకాల గురించి వివరించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతులు యూరియా కొనాలనుకున్నవారు ఫర్టిలైజర్ యాప్ ద్వారా కొనుగోలు చేసుకోవాలి. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు సంబంధిత



అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారని అన్నారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ కొండలు యాదవ్ పేర్కొన్నారు. గ్రామసభలో గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశం,ఉపసర్పంచ్ రామచంద్రయ్య వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు





ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి -- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి

బురాన్ పూర్ గ్రామ సభలో కలెక్టర్ దీపక్ తివారి వెల్లడి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి వెల్లడించారు. వికారాబాద్ మండలం బురాన్ పూర్ గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువుల వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఓడిసిపట్టడం, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు.పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు.ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున, తక్కువ సాగు నీటి అవసరం కలిగిన ఎంటలను విత్తుకోవాలని హితవు పలికారు.ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు. కాగా, వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా పట్టణాలు, నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటంచడం ద్వారా ఈగలు, దోమల వ్యాప్తిని నివారించవచ్చని, తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు.తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు.

ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ అవగాహన కల్పించారు.జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు. గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి డీ.పీ.ఓ జయసుధ, తహసిల్దార్ లక్ష్మి నారాయణ, ఎం పి డి ఓ వినయ్ కుమార్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సుద్దులం తండా గ్రామంలో ప్రజా పాలన.

**కోటగిరి, జూన్ 8, నీలగిరి వార్తా ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని సుద్దులం తాండ గ్రామంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సుద్దులం తండా గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మార్వో గంగాధర్, ఎంపీడీవో విష్ణు, ఏ ఈ పి ఆర్ నవదీష్ గౌడ్, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, గ్రామ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.




# కోటగిరి మండలంలో బడిబాట కార్యక్రమం.

**కోటగిరి, జూన్ 8 , నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని హరిలాల్తండా గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కారక్రమంలో గ్రామంలో ఉన్న పిల్లలందరూ బడికి పంపించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి , ఎమ్మార్వో గంగాధర్, ఎండిఓ శ్రీ విష్ణు, పి. ఎం. జెడ్ పి హెచ్ ఎస్ కోటగిరి పాఠశాల ఉపాధ్యాయులు బర్ల సాయులు, హర్షద్ హుస్సేన్, వంశీ, కిషన్ ,విశాల్, హరిలాల్ తాండ ఉపాధ్యాయురాలు సుల్తానా బేగం. గ్రామంలో తదితరులు పాల్గొన్నారు.




# బడిబాట కార్యక్రమం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి (సతీష్ )**

కొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో బడి బాట కార్యక్రమము నిర్వహించారు .బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచారం చేస్తూ పాఠశాల సాధించి ఉత్తమ ఫలితాలను, విద్యార్థులకు పాఠశాలలో గల మౌలిక సదుపాయాలు ఉత్తమ బోధన కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ చీజజ, స్కౌట్స్ అండ్ గైడ్ గురించి వివరిస్తూ పిల్లల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ ,పుష్పలీల , దామోదర్, కన్యాకుమారి, మహేశ్వర్, సత్యప్రకాష్, మహేందర్, రాజమణి, రజిత, జ్యోతి , శ్రీధర్, రవీందర్ మరియు అనూష పాల్గొన్నారు.




# స్ట్రీట్ వెండర్ షాపుల కేటాయింపులో అక్రమాలు-

## టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ డిమాండ్.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిది (సతీష్)**

కరీంనగర్ లోని సివిల్ హాస్పిటల్ పరిసరాల్లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన స్ట్రీట్ వెండర్ దుకాణాల కేటాయింపు ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత పారదర్శకంగా జరగాల్సిన ఈ ప్రక్రియ, నిబంధనలకు విరుద్ధంగా, అనుచిత ప్రభావాలకు లోనై జరిగిందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ ధ్వజమెత్తారు. పేదల ఉపాధి కోసం ఉద్దేశించిన ఈ వనరులను ప్రభావశీలురు దక్కించుకునేలా యంత్రాంగం వ్యవహరించడం శోచనీయమని ఆయన విమర్శించారు.వివాదాస్పదంగా మారిన షాపుల కేటాయింపు ప్రక్రియలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, లబ్ధిదారుల పూర్తి జాబితాను వెంటనే బహిరంగపరచాలి. సిఫార్సులు, మధ్యవర్తిత్వాలకు తావులేకుండా, క్షేత్రస్థాయిలో ఉన్న నిజమైన స్ట్రీట్ వెండర్లకే దుకాణాలు దక్కేలా పునఃసమీక్ష



చేపట్టాలి.పేదలకు జీవనాధారంగా ఉండాల్సిన ఈ షాపులు కొందరి వ్యక్తిగత ఆస్తులుగా మారకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఈ ప్రక్రియలో పారదర్శకత లోపిస్తే మరియు అర్హులకు అన్యాయం జరిగితే, బాధితులను ఏకం చేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు, ధర్నాలకు దిగుతామని, జిల్లా యంత్రాంగాన్ని నిలదీస్తామని సంఘం హెచ్చరించింది.ప్రభుత్వ పథకాలు చిరు వ్యాపారుల ఆశలను ఆవిరి చేసేలా ఉండకూడదని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేస్తోంది. పేదల హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని, వాస్తవ లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కరువు

## ప్రజావాణిలో బీజేపీ కార్పొరేటర్ల వినతి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి , తోట అనిల్ , ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , కర్రె పద్మ లు సోమవారం రోజున ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ఈనెల 15న ప్రారంభమవుతాయని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నగరంలోని అన్ని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధానంగా త్రాగునీరు , మరుగుదొడ్ల నిర్వహణ , విద్యుదీకరణ , తరగతి గదిలో మరమ్మత్తులపై , మధ్యాహ్న భోజన కిచెన్ షెడ్లు, రక్షణ గోడలు తదితర విషయాలపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా పాఠశాల ఆవరణలో భారీ వృక్షాల వల్ల ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని , రాబోయే వర్షాకాలం , ఈదురు గాలులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ వృక్షాలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. "కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై అధికారులు, విద్యాశాఖ వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు బిజెపి కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్రె పద్మ , బండ రమణారెడ్డి , తోట అనిల్ లు విజ్ఞప్తి చేశారు.



# విద్యాశాఖ అండతో ప్రైవేట్ పాఠశాలలు దోపిడి.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారాపు వెంకటేష్ ,మచ్చ రమేష్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

జిల్లాలో,నగరంలో ప్రైవేట్ పాఠశాలల వారు విద్యా వ్యాపారం చేస్తూ అక్షరాలతో లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని కరీంనగర్ జిల్లాలో బీటెక్ ఫీజుల కంటే ఎల్ కే జి ఫీజులే ఎక్కువగా ఉన్నాయని, అడ్మిషన్ ఫీజు పేరుతో అయిదు వేల 20,00వేల వరకు వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, వరల్డ్ అని హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే అనేక పాఠశాలలో పాఠశాలల ఆవరణలోనే వచ్చే విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని, ఫీజుల నియంత్రణ లేదని మౌలిక వసతుల కల్పనలేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారులే వత్తాసు పలుకుతూ వారికి అండగా నిలుస్తున్నా కరీంనగర్ జిల్లా డీఈఓ ను సస్పెండ్ చేయాలని వెంటనే నగరంలో నిబంధన విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహణలో ఉన్న, ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని అనుమతి లేని పాఠశాల పేర్లు బహిర్గతం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ఛాంబర్ ముట్టడిస్తామని వెంకటేష్,మచ్చ రమేష్ హెచ్చరించారు.





# నేడు నీటి సరఫరా బంద్.

## కే ఎం సి వాటర్ ట్యాంక్ వాల్వ్ కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ మెడికల్ కళాశాల( కే ఎం సి)లో గల వాటర్ ట్యాంక్ వాల్వ్ కు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు (మంగళ వారం) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈ ఈ రవి కుమార్ నేడొక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భం గా ఇట్టి ట్యాంక్ పరిధి లోని రంగం పేట, దత్త క్షేత్రం, పోతన నగర్, రాజీవ్ కాలనీ, పాపయ్య పేట చమాన్, మున్సిపల్ క్వార్టర్స్ ,కృష్ణ మందిర్ వెనకాల, భద్రకాళి రోడ్డు ములుగు రోడ్డు, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో మంగళ వారం నీటి సరఫరా జరగదని స్థానిక కాలనీ వాసులు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియా కు సహకరించాలని ఈ ఈ కోరారు.

# 10 తేదీ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా .

## సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్ )**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం మోపడానికి పదేపదే వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నామని,దీన్ని విజయవంతం చేయుటకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డీజిల్ ధరలు,గ్యాస్ ధరలు పెరగడం వల్ల ప్రజల జీవనప్రమాణలపై ఆ ప్రభావం పడుతుందని, పేదల ఆర్థిక స్థితి గతులు చిన్నా భిన్నం అవుతున్నాయని,సిలిండర్ల పై వంటచేసుకునే పరిస్థితి లేకుండా పోతుందని, చిన్న చిన్న ఉద్యగాలు, ప్రైవేట్ రంగాల్లో తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకునే వారు కనీసం వారివారి వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకోవడానికే భయపడుతున్నారని అన్నారు.దేశంలో గ్యాస్ పెట్రోలు డీజిల్ కు ఎలాంటి కొరత ఏర్పడదని ప్రగల్భాలు పలికిన బిజెపి పాలకులు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ధరలు పెంచి సామాన్యులపై పెను భారం మోపే విధంగా ధరలు విపరీతంగా పెంచిందని ఈ నేపథ్యంలో 10వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# దేవుని తండా గ్రామంలో గ్రామస్థులు ఆర్టీసీ బస్సును అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ధర్నా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

లింగంపేట నుండి వట్టిమల్ల వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణం నిలిపివేసిన ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల దేవుని తండా గ్రామంలో గ్రామస్థులు ఆర్టీసీ బస్సును అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ముమ్మరంగా ధర్నా నిర్వహించారు. లింగంపేట నుండి వట్టిమల్ల వెళ్లే ప్రధాన రహదారిలో గత కొంతకాలంగా బ్రిడ్జి (బిరుదు) పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడమే ఇందుకు కారణం.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో, ఈ పనులు పూర్తికాకపోవడం వల్ల దేవుని తండా మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురదమయంగా మారిన రోడ్ల వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణించడం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు ముదరక ముందే తక్షణమే స్పందించి నిలిచిపోయిన బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు భూక్యా గబ్బర్ సింగ్, బానోత్ భాస్కర్, భూక్యా తిరుపతి, గూగులోతు రాములు, నూనావత్ రాజు,రాజు, భూపతి, తిరుపతి, బిక్య, రామా, లక్ష్మీ, రంబీ స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని వారు స్పష్టం చేశారు.







# నేడు కాళేశ్వరంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సర్వసభ్య సమావేశం.

**జయశంకర్ భూపాలపల్లి. జూన్ 8,నీలగిరి వార్త**

జిల్లాలోని పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కాళేశ్వరంలో జిల్లా స్థాయి జర్నలిస్టుల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు.మంగళవారం ఉదయం 10 గంటలకు కాళేశ్వరం లో జరగనున్న ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్, కంకనాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని. ఈ సందర్భంగా జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, గృహ స్థలాల కేటాయింపు, పెన్షన్, బీమా సదుపాయాలు, సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన సమస్యలు, మీడియా రంగంలో నెలకొంటున్న సవాళ్లు, డిజిటల్ మీడియా యుగంలో జర్నలిస్టుల బాధ్యతలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు అధ్యక్షులు సతీష్ కుమార్ తెలిపారు. సంఘ సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేనేత కార్మికుల ధర్నా

**టెండర్ విధానం రద్దుచేసి టెస్కో ద్వారానే ఖరీదు చేయాలని డిమాండ్.**

**ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం వక్తల ఉద్ఘాటన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చేనేత కార్మికుల ఎడల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమవారం హనుమకొండ ఏకశిల పార్కు నుండి వందలాది మంది మహిళలతో సహా చేనేత కార్మికులు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, పీసీసీ చేనేత సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పకటేశ్వర్లు, ఆప్కో మాజీ డైరెక్టర్ డి సత్యనారాయణ మూర్తి మాజీ కార్పొరేటర్స్ కుసుమ సతీష్, యెలుగం చిన్న భద్రయ్య, వన్నాల వెంకటరమణ, ఆడెపు రవీందర్ తదితరులు ధర్నాను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత ఎనిమిది రోజులుగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో మగ్గాలు బంద్ పెట్టి ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వ స్పందించనందున శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి టెండర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ శాఖలకు అవసరమైన బెడ్డింగ్ మెటీరియల్( కార్పెట్లు మరియు బెడ్ షీట్లు) యధావిధిగా టెస్కో సంస్థకు ఆర్డర్ ఇప్పించి పేద చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాలో 50, 000 మందికి పైగా చేనేత కార్మికుల జీవనోపాధిని దెబ్బ తీసే విధానాన్ని విడనాడకుంటే రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మిక ఉద్యమం ఉధృతమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలసి వస్తుందని హెచ్చరించారు. చేనేత కార్మికులను నిర్లక్ష్యం చేస్తే అందుకు ప్రభుత్వం తగిన మూల్యం




చెల్లించుకోవలసి వస్తుందన్నారు. ఈ నిరసన ప్రదర్శన ధర్నా కార్యక్రమానికి చేనేత సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షులు పంతగాని శ్రీనివాస్, కార్యదర్శి మాషబత్తుల కుమారస్వామి, చేనేత నాయకులు ఆడెపు రవిరాజు, అడిగొప్పుల సంపత్ , వొడ్నాల నరేందర్, వైద్యం రాజగోపాల్, యెలుగం వెంకటమల్లు, కొలిపాక మధునయ్య, కూరపాటి సంపత్, వూషకోయల వీరస్వామి ,దువ్వల రాజేందర్ , బూర వేణు ,ఆకునూరి జయరాజ్, కోడూరి రమేష్, యెలుగం సాంబయ్య, ఆడపు రవి, యెలుగం శ్రీనివాసు, కోట మల్లయ్య, పొన్నం మాధవి, పసునూరి రమాదేవి, దాసరి సునీత, యెన్నం సత్యకళ తదితరులు నాయకత్వం వహించారు. ధర్నా అనంతరం చేనేత ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యలు వివరించి ముఖ్యమంత్రి కి పంపించే వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలం.

**పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి.**

**కార్పొరేట్ దోపిడిని అరికట్టాలి.**

**ఎంసిపిఐ(యు) కలెక్టరేట్ ధర్నాలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

విపరీతంగా పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు కనీస అవసరాలు తీర్చుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) చట్టాన్ని చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.సోమవారం ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపుమేరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏకశిలా పార్క్ నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వచ్చి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాల కారణంగా ప్రజలు రైతులు కార్మికులు ఆదివాసీలు తీవ్రమైన సామాజిక ఆర్థిక పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటు న్నారని, మరోవైపు ఆకాశాన్నంటిన ధరలు, ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల ధరలు, ధనిక పేదల అంతరాలు, పారిశ్రామిక సంస్థలు మూతపడటం, వ్యవసాయ సంక్షోభం అలాగే పర్యావరణ పరిరక్షణ లేకపోవడం వల్ల అందరిని ప్రభావితం చేసే ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సంక్షేమాన్ని దేశ రక్షణను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన చేసి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. అందుకని సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్ డీజిల్ సహజవాయువు ఎరువుల ధరల పెంపును ఉపసంహరించాలన్నారు. ప్రజలకు హాని కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందం నుండి వ్యవసాయ ఉత్పత్తులు పాడి ఉత్పత్తులు పండ్లు కూరగాయలను మినహాయించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులకు




అనుగుణంగా కనీసం మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధమైన హోదా కల్పించి అంతకంటే తక్కువకు కొనుగోలు చేసే వారిపై శిక్షలు విధించాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను మరియు ధరల కమిషన్ను చట్టబద్ధమైన సంస్థగా మార్చాలన్నారు. కార్మికులను నియంతృత్వంగా దోచుకునే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని మహిళలపై పసిపిల్లలపై పెరుగుతున్న అఘాయిత్యాలను లైంగిక దాడులను అరికట్టి రాజకీయ సంబంధం లేకుండా దోషులను కఠినంగా శిక్షించాలి. నీటి పేపర్ లీకేజీ సీబీఎస్ఈ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి విద్యార్థులకు వ్యవస్థపై నమ్రత కల్పించాలని, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమను మరియు క్యూబా పై దాడి చేస్తామన్న బెదిరింపులను ఇరాన్ వెనిజులా పై దాడులను దేశరదుగా ఖండించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద కి మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర నాయకులు మోర్తాల చందర్ రావు, గోనె కుమారస్వామి, సింగతి సాంబయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోతు సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ బాసిపాక రమేష్ అప్పనపురి నర్సయ్య మాలి ప్రభాకర్ బల్సుకురి నర్సయ్య ఐతం నాగేష్ బిట్ల సమ్మయ్య పరిమళ గోవర్ధన్ రాజు జట్టి రాజు ఉడుత గణేష్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**శ్రీ ఆర్యవైశ్య వాసవిమాత పరపతి సంఘం మహాత్మా గాంధి రోడ్ ఆధ్వర్యంలో.**

# యమునా పుష్కర పవిత్ర స్నానానికై మధుర బయలుదేరిన 100 కు పైగా సభ్యులు.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

దేవగురువు బృహస్పతి కర్కాటక రాశిలో ప్రవేశం మొదలు యమునా నది పుష్కర సంరంభం ఆరంభం జరిగింది. ఈ సందర్భంగా 100 కు పైగా సభ్యులతో శ్రీ ఆర్యవైశ్య వాసవిమాత పరపతి సంగం మహాత్మ గాంధీ రోడ్డు ఆధ్వర్యంలో యమునా పుష్కర స్నానికై మధుర తెలంగాణా వఃజూతీవంం లో నేడు బయలు దేరారని సంఘం అధ్యక్షులు శ్రీ ఇరుకుల్ల రమేశ్ తెలియ చేశారు.ప్రతీ సంవత్సరం కూడా సాధారణ సభ్యులతో మరియు ప్రత్యేకంగా జు.జ సభ్యులతో దేశంలో ఉన్న పుణ్య క్షేత్ర సందర్శన ఉంటుందని అధ్యక్షులు రమేశ్ తెలియచేసారు అవిభాజ్య స్నేహితం సమాజానికి అత్యావశ్యకమని వారు అన్నారు , ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాధించ వచ్చునియు,నేటి రోజుల్లో ఉన్న సమయభావం వల్ల మానసికంగా ఆనందంగా ఉండటం కష్టం అవుతుందని అన్నారు, దీనికి ప్రత్నమ్యాయం కేవలం వివిధ పుణ్య క్షేత్ర సందర్శనం, దీని వల్ల లేని పని ఒత్తిడి తగ్గి ఆరోగ్యం ఆనందం కలుగుతుందని, వివిధ ప్రాంతాల సందర్శన వల్ల భిన్న సంస్కృతలపై అవగాహన కలుగుతుందనియి అన్నారు.దేశంలో ఎక్కడ ఏ పవిత్ర కార్యం జరిగిన మన తెలుగు వారు అత్యధికంగా పాల్గొంటారని, అందులో వరంగల్ ప్రజల స్పందన మరింతగా ఉంటుందని వారు అన్నారు.పుష్కరుడు ముక్కోటి దేవతల ఆశీస్సులతో చేతిన పూర్ణ కుంభంతో ఆ ఆ నదుల్లో ఉన్నప్పుడు మొదటి 12 రోజుకు ఆది పుష్కారాలని, నిష్క్రమించే చివరి 12 రోజులు అంత్య పుష్కారాలని ప్రతీతి. యమునా నదికి జూన్ 02 నుండి పుష్కర సంరంభం ఆరంభం అయిందనియి, నదిలో పుణ్య స్నానం విశేష ఫలితం ప్రసాదిస్తుందని పండితుల వేద ప్రమాణం అని వారు అన్నారు, సతీ సమేతంగా సరిగంగ స్నానం సనాతన ధర్మంలో ఉతకృష్టమని అందుకే వ్యయ ప్రయాసలకొర్చి సమైక్యంగా మధుర బయలుదేరామని నిర్వాహకులు అన్నారు. ఈ యాత్ర ముగించుకుని మళ్ళీ 12 రాత్రి తిరిగి వస్తామని అన్నారు. ప్రయాణంలో భాగంగా వివిధ ఆలయాలతో పాటుగా ప్రపంచ ప్రసిద్ధ తాజ్ మహల్ సందర్శన సైతం ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ ఇరుకుల్ల రమేశ్, కోశాధికారి బెజుగం రజినీకాంత్,కుంచం వీరభద్ర రావు, ఉపాధక్షులు కొత్త వెంకటకృష్ణ కరుణాకర్, దివ్వెల శ్రీనివాస్, పాలరాపు ఫణేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి బూరెలా సత్యనారాయణ మహిళ సంగ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

**జిల్లా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్టేషన్ ఘనపూర్ కేంద్రంలో సోమవారం జిల్లా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, ఈ నెల 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యా హక్కు చట్టం ( =ఙు)ను అనేక ప్రైవేట్ పాఠశాలలు ఉల్లంఘిస్తూ, విద్యాసంస్థలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని విమర్శించారు. విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చి, పేద మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు.అలాగే, సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రతి ఒక్క ప్రైవేట్ స్కూల్లో 25% ఉచిత నిర్బంధ విద్య అందజేయాలని చట్టంలో ఉన్నజిల్లాలో ఏ ఒక్క పాఠశాల కూడా అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల బస్సులకు అవసరమైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టి, విద్యార్థుల హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా జిల్లా సమితి తరఫున విజ్ఞప్తి చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.



# ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీకి సైనికుడిలా పనిచేయాలి.

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ లోని ఎం. కె నాయుడు హోటల్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు , అబ్జర్వర్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ, కేతూరి వెంకటేష్, షామీర్పేట్ రాజేష్ గారితో కలిసి బూత్ స్థాయి నాయకులకు ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఓటర్ల జాబితాల సవరణ జరిగే ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఓట్లు వేసాం కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రేపు మన ఓటే జాబితాలో లేకుండా చేసే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు. పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల పేరుతో జరిగిన అవకతవకల కారణంగా ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి దీూూా, ప్రతి బూత్ అధ్యక్షుడు ఓటు హక్కు పరిరక్షణ కోసం యోధుడిలా పనిచేయాలి అని కొండా మురళి పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లేకపోవడంపై చేస్తున్న పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీ కోసమే కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమేనని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొండా మురళి పేర్కొన్నారు. దీూూాలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదు, మారిన చిరునామాల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు.ఓటర్ల జాబితానే ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది. బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా కొండా మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మీసాల ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పోలింగ్ బూత్ ఏజెంట్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 8,**



సోమవారం : సామాన్యులు గృహ అవసరాల కోసం వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై 29 రూ.లు పెంచటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కొంతకాలం క్రితమే ఒకేసారి 60 రూ.లు పెంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్ళీ 29 రూ.లు పెంచిన సామాన్యులపై పెనుభారం మోపిందన్నారు. అంతర్జాతీయంగా పెరగకపోయినా యుద్ధం సాకుతో మొత్తం 89 రూ.లు ఒక సిలిండర్‌పై పెంచటం గ్యాస్ కంపెనీలకు దోచి పెట్టటానికే అన్నారు. వెంటనే 89 రూ.ల పెంపును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచబోమని ప్రజల్ని నమ్మించిన బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన వెంటనే నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని, తాజాగా గ్యాస్ ధరలు పెంచిందని కొద్ది రోజుల్లోనే వంట గ్యాస్‌పై 25 రూ.లు పెంచే ప్రయత్నం చేస్తుందన్నారు. వాణిజ్య సిలిండర్‌పై ఈ కాలంలోనే 1300 రూ.లు పెంచి మొత్తం 3000 రూ.లు దాటిందని, ఫలితంగా అన్ని ఆహార పదార్థాల ధరలు, గ్యాస్ పెట్రో ఆధారిత రవాణా యితర ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు లాభాలు కురిపిస్తూ, సామాన్యులకు కడగండ్లు కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనల సెగ తగిలిస్తామని హెచ్చరించారు.

# మల్కాపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అడుగంటిన అభివృద్ధి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

99 రోజుల ప్రణాళిక గ్రామసభలో ప్రజలు అధికారులను నిలదీతా ప్రజల ఆగ్రహం గత మూడు నెలలుగా గ్రామంలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయకపోవడం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కాపేట గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా గతంలో తీసిన మోరీల చెత్త కుప్పలు ఇప్పటికీ రోడ్లపైనే ఉండడంతో పారిశుద్ధ్య సమస్యలు మరింత తీవ్రమయ్యాయి ఈ సమస్యలపై ప్రతి గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామ ప్రజలు విసుగెత్తిపోయారు నిర్వహించిన 99 రోజుల ప్రణాళిక గ్రామసభలో ప్రజలు అధికారులను నిలదీశారు గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీల నిర్వహణలో నిర్లక్ష్యం, చెత్త తొలగింపులో వైఫల్యంపై ప్రశ్నల వర్షం కురిపించారు అయితే ప్రజలు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేక పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ మరియు గ్రామసభకు హాజరైన అధికారులు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారు ప్రజా సమస్యల పరిష్కారమే నిజమైన అభివృద్ధికి పునాది" అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు ఇకనైనా గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీల నిర్వహణలో నిర్లక్ష్యం, చెత్త తొలగింపు చేసి గ్రామాన్ని అభివృద్ధికి బాటలు వేయాలని గ్రామస్తులు తెలిపారు.




# బల్దియా లో ప్రజావాణి కార్యక్రమం.

## వివిధ విభాగాలకు చెందిన 66 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా సూపరిండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ)రాజ్ కుమార్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.

1. టౌన్ ప్లానింగ్............19
2. ఇంజనీరింగ్...21
3. రెవిన్యూ.......08
4. హెల్త్ శానిటేషన్..12
5. నీటి సరఫరా.....04
6. హార్టికల్చర్......02

...................

మొత్తం = 66

...................

ఈ కార్యక్రమంలోసి పి రవీందర్ రాడేకర్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం , ఈఈ సంజయ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, అన్ని వింగ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్ అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు
పలువురు దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి.. సమస్యకు పరిష్కారం చూపారు.ముస్తాబాద్ మండలం గూడెంకు చెందిన చింతకింది లస్మయ్య, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన ముద్రకోల దీన దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తక్షణమే స్పందించి చింతకింది లస్మయ్య కు మాన్యువల్ ట్రై సైకిల్, ముద్రకోల దీనకు వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారికి వెంటనే మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రజావాణిలో 65 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 65 దరఖాస్తులు వచ్చాయని, అర్జీదారులు సమర్పించిన వినతులను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి లో అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డిఆర్ఓ పాండు, జెడ్పి సీఈవో చందర్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



# ఆకారపు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో స్వామివారికి.

## పురుషోత్తమ మాసం అష్టం పురస్కరించుకొని 33 రజిత బిల్వదళాలతో అలంకారం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం ఆకారపు వారి గుడి స్టేషన్ రోడ్ వంగల్ సోమవారం అధిక మాసం పురుషోత్తమ మాసం అష్టమి పురస్కరించుకొని స్వామివారికి 33 రజిత బిల్వదళాలతో అలంకారం చేయడం జరిగింది. స్వామివారికి పంచామృత అభిషేకం చేసి స్వామివారిని మహాకాళేశ్వరుడుగా అలంకరించి నీరాజనం మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ ఫణి శర్మ ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకారపు హరీష్ స్వాతి దంపతులు ఆలయ ఈవో పి కిషన్ రావు సాగర్ నగేష్ లక్ష్మి అరుణ మాధురి లక్ష్మిని సునీత వాణి సతీష్ కుమార్ స్వాతి యువరాజ్ నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు.

## మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఖిల్లా వరంగల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజా సమస్యలనన్నింటిని పరిష్కరించేందుకు ఉపయోగపడింది, ముఖ్యంగా గ్రామసభలలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడానికి ఎంతగానో ఉపయోగపడిందని తాజా మాజీ 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా 37వ డివిజన్ తూర్పుకోట పోచమ్మ గుడి ఆవరణంలో 99 రోజుల యాక్షన్ ప్లానింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభకు వార్డు ఆఫీసర్ రవి అధ్యక్షతన జరిగింది..ఈ సభకు ముఖ్యఅతిథిగా చేసిన 37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు దగ్గరగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అందులో భాగంగానే గ్రామసభలు నిర్వహించి ప్రజలకు దగ్గర అయిందని ఈ క్రమంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్ని రంగాల లో ఏ విధమైనటువంటి అభివృద్ధి జరిగింది ప్రజలందరికీ తెలిసే విధంగా వివిధ రంగాలలో సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అభివృద్ధిని ముందుకు తీసుకోవడానికి ఎంతగానో తోడ్పడింది అలాగే ప్రజలనుంచెలు దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం అధికారులతో నిరంతరం కృషిచేసి అభివృద్ధిని మరింత ముందు ఇసుకపోవడం వల్ల ఉపయోగపడుతుందని ప్రజలందరూ గమనిస్తూ రాబోయే కాలంలో ప్రజా పాలనకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యల పైన ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూములు పెన్షన్స్ ఉచిత కరెంటు వివిధ అంశాల కోసం దరఖాస్తులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ అభిషేక్ ఎలక్ట్రికల్ ఏ ఈ రామకృష్ణ జిపిఓ నరసింహస్వామి వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ బిల్ కలెక్టర్ మున్నం చందర్ లతోపాటు రాంబాబు శ్రీనివాస్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.



# కాకతీయ వర్సిటీ పీజీ పరీక్షలు ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ కళాశాలలలో ఎం.ఏ., ఎం.కామ్., ఎం.ఎస్‌సి. నాలుగవ సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతున్న పరీక్షల నిర్వహణను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పరిశీలించారు.పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు నిరంతర విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పరీక్ష సమయానికి అర్ధగంట ముందుగా కళాశాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు ఈనెల 19వ తేదీ వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# 24 గంటల్లో నిందితుల అరెస్ట్, దొంగిలించిన సొమ్ము స్వాధీనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ పార్కింగ్ ప్రాంతంలో మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి, అపహరించిన బంగారు మంగళసూత్రంతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. 8 వ తేదీన న్యాల్కల్ గ్రామానికి చెందిన మాముళ్ల నవనీత తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వేములవాడకు వచ్చారు. ఎస్ఆర్ఆర్ పార్కింగ్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున 04:00 గంటల నుండి 04:30 గంటల మధ్య ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించారు. బాధితురాలు ప్రతిఘటించగా, నిందితులు ఆమె మెడను పట్టుకొని నోటిని చేతులతో మూసివేసి ఊపిరి ఆడకుండా చేసి, మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. దర్యాప్తు సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు.

**అరెస్టు చేయబడిన నిందితులు:**

1. అకమ్మ అశోక్, వయస్సు 29 సంవత్సరాలు, పెద్దగుండవెల్లి గ్రామం, దుబ్బాక మండలం, సిద్ధిపేట జిల్లా.
2. పంజా చందు, వయస్సు 31 సంవత్సరాలు, పెద్దగుండవెల్లి గ్రామం, దుబ్బాక మండలం, సిద్ధిపేట జిల్లా.

విచారణలో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. నేరానికి ముందు సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పార్క్ చేసిన హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను దొంగిలించి, అదే వాహనంపై వేములవాడకు వచ్చి ఈ చోరీ–లాక్కెళ్లే నేరానికి పాల్పడినట్లు తేలింది.



**నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆస్తి:**

సుమారు 20.120 గ్రాముల బరువు గల, రూ. 56,250/– విలువైన బంగారు మంగళసూత్రం. హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ 28 డీూ 3153).

నిందితులను అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచడం జరుగుతుంది. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి, చోరీకి గురైన ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ రాంమోహన్, పీసీలు గోపాల్, పంతులు, బ్లూ కోల్ట్ పీసీ సంపత్ లను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ టౌన్ అభినందించి, వారి సేవలను ప్రశంసించారు.

వేములవాడకు వచ్చే భక్తులు తమ విలువైన నగలు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నాము అని పోలీసులు తెలిపారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలి.

### కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

గృహ వినియోగ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరను మరోసారి 29 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనేఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు.. దేశంలో ఇంధనం నిల్వలకు ఎలాంటి కొరత లేదని చెబుతూనే మరోవైపు గ్యాస్ ధరలను పెంచడం కేంద్రం అవలంబిస్తున్న ద్వంద వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు.. గ్యాస్ ధరల పెంపుతో సామాన్యమైన ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.. ఇప్పటికే డీజిల్ పెట్రోల్ వానిజ్య సిలిండర్ల ధర పెంపుతో నిత్యవసర వస్తువుల ధరలు కూడా మండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు .. పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు, గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళనలు చేపడుతామని వెల్లడించారు.. అంతర్జాతీయ యుద్ధ వాతావరణం, హార్మోజ్ జలసందిలో అంతరాయాలు సాకుగా చూపుతూ ధరలు పెంచడం సమర్థనీయం కాదని పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకొని సామాన్యమైన ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు...



# ఉమ్మడి రాష్ట్రంలో స్వాతంత్ర్య ఫలాలు రాజ్యాంగ ఫలాలు అందక సబ్బండ వర్గాలు నిర్లక్ష్యానికి సంక్షేమానికి దూరమైనారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహాత్మా జ్యోతిబా పూలే–డా. భీఆర్ అంబేద్కర్ ఆశయాల ఆలోచనల ప్రకారం అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం పొలాస నరేందర్ ఇంచార్జ్ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం అణగారిన వర్గాలకు జనాభా ప్రాతిపదికన రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్య,ఉద్యోగ,ఉపాధి పరంగా ప్రమోషన్లలో,క్రీడల్లో సామాజిక న్యాయం, సమ న్యాయం జరుగాలని,అట్టడుగు బడుగు బలహీనర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు,రాజ్యాంగ ఫలాలు , సమాన అవకాశాలు దక్కాలని మహాత్మా జ్యోతిబా పూలే, భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లు బలహీనవర్గాల వారి పట్ల కన్న కలలను నిజం చేయాలని,వారి ఆశయాలను ఆలోచనలను సిద్ధాంతాలను,ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ పొలాస నరేందర్ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. బీసీల వ్యక్తిత్వం,ఆత్మ గౌరవం దెబ్బతినకుండా ఉండుటకు గాను,బీసీలపై దాడులు,కులాల పేరుతో దూషణలు జరుగకుండా ఉండుటకు గాను ,అణగారిన వర్గాల అణచివేతకు పన్నె కుట్రలకు అడ్డు కట్ట వేయుటకు గాను "బీసీ రక్షణ చట్టం" ఒక్కటే మార్గమని, అందుకు బీసీ రక్షణ చట్టాన్ని తేవాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సబ్బండ వర్గాలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం, సమ న్యాయం జరుగుతదన్న "భరోసా" కలగాలంటే కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో కులగణన చేపట్టాలని , జనగణనలో కులగణన చేపట్టుటకు ఏ మాత్రం కోర్టుల అభ్యంతరం లేనందున కేంద్రం కులగణన చేపట్టుటకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంను రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ కోరారు.



## వేములవాడ నియోజకవర్గం ఓటర్ల నమోదు కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీలు భాగస్వాములు కావాలని ఆర్డీఓ కె. ఎస్ బి.కుమారి సూచన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నూతన ఆర్డీఓ కే. ఎస్ బి.కుమారిని సన్మానించిన అఖిలపక్ష నేతలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నూతనంగా విచ్చేసిన ఆర్డీఓ కె. ఎస్ బి.కుమారి ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు అఖిలపక్ష నేతలతో సమావేశాన్ని నిర్వహించారు.ఓటర్ల నమోదు కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల శ్రేణులు భాగస్వాములు కావాలని,అన్ని రాజకీయ పార్టీల పక్షాన నియోజకవర్గంలో నున్న అన్ని బూతులకు బూతుకు ఒక్కరి చొప్పున ఎజెంటును నియమించుకోవాలని,ప్రభుత్వ పరంగా కూడా ప్రతి బూతుకు ఒకరు చొప్పున బూతు లెవల్ అధికారులను నియమించడం జరిగిందని ఆర్డీఓ తెలిపారు.ప్రభుత్వ పరంగా బూతులవారిగా నియమించిన బిఎల్ఓ లు మరియు వివిధ రాజకీయ పార్టీల పక్షాన నియమించిన బిఎల్ఏ ల సమన్వయంతో,కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల చేర్పులు మార్పులు,బొకస్ ఓటర్లు నమోదు కాకుండా,చనిపోయిన వారిని ఓటర్ లిస్టు నుండి తొలగించుటకు, డబల్ ఓటర్లు లేకుండా,ఓటర్ల పేర్లు వారి అడ్రస్ లు తప్పుగా పడకుండా చూడాలని ఆర్డీవో బిఎల్ఓ లను, బిఎల ఏ లను కోరారు.సమావేశంలో అఖిలపక్ష పార్టీల నేతలు వి.నిత్యానందరావు కాంగ్రెస్, పొలాస నరేందర్ బీఆర్ఎస్, పిన్నింటి హన్మాండ్లు బీజేపీ,చింతలకోటి రామస్వామి గౌడ్ టీడిపి,డిప్యూటీ తహసీల్దార్ సురేష్,డీఏఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు భక్తులకు అన్నదానం తోపాటు స్వీట్ల పంపిణీ పంపిణీ







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1885 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా శ్రీమతి కోహినేని లక్ష్మి జ్ఞాపకార్థం ఇది భర్త కోయినేని అంజయ్య మరియు కుటుంబ సభ్యులు, చర్లపల్లి హైదరాబాద్ వాస్తవ్యులు విభాషి వెంకటరావు మల్లేశ్వరి దంపతులు, పుట్టినరోజు సందర్భంగా ఎల్ల అనిల్ మరియు కుటుంబ సభ్యులు, శివుడికి ప్రీతికరమైన సోమవారం రోజున పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ శాశ్వతదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ తమ్మల సంతోష్ గొట్టం శ్రీనివాస్ మరియు కోయినేని అంజయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మామిడిపల్లి హన్మజిపేట రోడ్డుపైకి పొడుచుకొచ్చిన చెట్ల కొమ్మలు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**






ప్రమాదాలకు నిలయంగా మారిన మామిడిపల్లి, హన్మాజీపేట మార్గం.. ప్రస్తుతం ప్రమాదాలకు నిలయంగా మారిందని బావుసాయిపేట ఉపసర్పంచ్ తిక్కల నవీన్ ఆందోళన వ్యక్తం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామాల మధ్య ప్రధాన రహదారి ప్రయాణికులకు నరకంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు విపరీతంగా పెరిగి రోడ్డుపైకి రావడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం ప్రస్తుతం ప్రమాదాలకు నిలయంగా మారిందని బావుసాయిపేట ఉపసర్పంచ్ తిక్కల నవీన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కూడా ఈ ప్రాంతంలో చెట్ల కొమ్మల వల్ల దారి కనిపించక పలువురు ప్రమాదాల బారిన పడ్డారని గుర్తుచేశారు. అయినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. మళ్లీ అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకముందే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేయాలని డిమాండ్ చేశారు. ప్రయాణికులకు రహదారి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

# భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ స్వయంగా పర్యవేక్షించిన ఆలయ ఈఓ







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సోమవారం నాడు భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన సోమవారం కావడం, మరోవైపు వేసవి స్కూల్, కాలేజీ సెలవులు ముగుస్తుండటంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.?భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజలు, నిత్య కళ్యాణం చండీ హోమం, సత్యనారాయణ వ్రతం, మహాలింగార్చన వంటి వివిధ రకాల ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్నారు. వర్షాల నేపథ్యంలో ఈవో ప్రత్యేక చర్యలు క్షేత్రస్థాయి పరిశీలనగత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ ఈఓ రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.

## ఈఓ పర్యవేక్షించిన ముఖ్యమైన అంశాలు:

పారిశుధ్యం (సానిటేషన్): ఆలయ పరిసరాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోకుండా తక్షణమే క్లీన్ చేయించారు. దోమలు, ఈగలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ చల్లించి, ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా నీటితో కడిగించారు. దర్శన లైన్లు: కోడె మొక్కుల లైన్లు, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శన క్యూలైన్లను స్వయంగా పరిశీలించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూశారు. త్రాగునీటి వసతి: వర్షం పడుతున్నప్పటికీ భక్తులకు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.?వేసవి ముగింపు, వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బందిని ఈఓ నిరంతరం అలర్ట్ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఈఓ రమాదేవి వెంట డిఇఓ భాస్కర్ శర్మ, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుల బహిష్కరణ చేశారని ప్రజావాణిలో ఫిర్యాదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కుల బహిష్కరణ చేశారని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దొంకెని నర్సింలు మంజుల. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కుల బహిష్కరణ చేశారని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిక్కనూరు మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన దొంకెని నర్సింలు మంజుల, ఈ సందర్భంగా దొంకెని నర్సింలు మంజుల మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం 30 తేదీ ఏప్రిల్ 2025 సంవత్సరంలో నా కుమారుడు దొంకేని నవీన్ కుమార్ మా కులానికి చెందిన అమ్మాయి గర్గుల ప్రతిభ మాల కులంతో కుటుంబ సభ్యుల మరియు కులం సభ్యుల సమితి లేకుండా వారిద్దరూ మేజర్లు అయినందున ఆర్య సమాజ్ ఈసీఐఎల్ గాయత్రి నగర్ కాప్రా మేడ్చల్ మల్కాజిగిరిలో ప్రేమ వివాహం చేసుకున్నారని, తర్వాత కొన్ని రోజులకు ఇంటికి వస్తే సంప్రదాయం ప్రకారం కులం అందరికీ రామేశ్వరపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్లో విందు కూడా ఇవ్వడం జరిగిందని, మా మాల మా కులస్తులను కాదని పెళ్లి చేసుకున్నందుకు మా కుల పెద్దలు 50వేల రూపాయలు జరిమానా కడితేనే మా కులం వారితో మాట్లాడాలని అంటున్నారని ఎవరు కూడా మాతో మాట్లాడడం లేదని దీనిపైన జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.



# వార్డు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు లో సోమవారం ఉదయం 8 గంటలకు మున్నూరు కాపు సంఘంలో 12వ వార్డు సభ నిర్వహించడం జరిగింది.ఈ సభలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, ఇంకుడు గుంత, డ్రైనేజీ, పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ,వార్డు సమస్యలపై చర్చించడం జరిగిందని ఈ సమస్యలపై పరిష్కారానికి 12 వ వార్డు కౌన్సిలర్ గా తనవంతు కృషి చేస్తానని కాసర్ల గోదావరి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ శ్రీమతి కాసర్ల గోదావరి స్వామి , మున్సిపల్ కమిషనర్ పర్వతాలు వార్డు సూపర్వైజర్ లలిత వార్డ్ ఆఫీసర్ వినయ్ కుమార్ మాజీ కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజి రావు, ఆశా వర్కర్లు డ్వాక్రా సంఘం లీడర్లు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# వేములవాడలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు..

## పాల్గొన్న చైర్మన్ పుల్కాం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

5,6,7,8,9,10,20 వార్డుల్లో పట్టణ ప్రగతి సభలు ఘనంగా నిర్వహించారువేములవాడ పట్టణ అభివృద్ధి ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యం: చైర్మన్ పుల్కం రాజు

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరల పంపిణీ అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ? 'ప్రజా పాలన' లక్ష్యం

ప్రజా సమస్యల పరిష్కారం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజల ఆరోగ్యం, వార్డుల సమగ్ర ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఉత్సాహంగా సాగింది. ఇందులో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5,7,8,10,20 వ వార్డుల్లో సోమవారం వార్డు సభలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందని పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు సుదీర్ఘమైన అవగాహన కల్పించారు. దోమల నివారణకు, అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలను ఇదే కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ?పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ... ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని చైర్మన్ తెలిపారు. ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి చర్యలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ గృహాల ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి, భవిష్యత్తులో వేసవి కాలంలో కూడా నీటి కొరత రాకుండా ఉంటుందని, పరోక్షంగా సకాలంలో వర్షాలు కురవడానికి ఇవి ఎంతో దో ప ా ద ప డ తా య ు ని వివరించారు.?వార్డుల అభివృద్ధిపై స్థానికులకు పూర్తి భరోసా ఇస్తూ... వార్డు ప్రజలకు ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు ఉన్నా, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల వంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే కౌన్సిలర్ల దృష్టికి, అధికారుల దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశాల్లో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొని శాంతిభద్రతలు, వార్డు ప్రణాళికలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు వాసాల లావణ్య శ్రీనివాస్ కశ శ్రీనివాస్ టైలర్ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ రామతీర్థం మాధవి రాజు సిరిగిరి సంగీత శ్రీకాంత్ కుమ్మరి శంకర్ మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ క్షేత్రస్థాయి సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు ఆయా వార్డుల మహిళలు, యువకులు, నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభలను విజయవంతం చేశారు.
















# ఎల్లారెడ్డి అభివృద్ధి ఎమ్మెల్యే తోనే సాధ్యం

## మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి భాగ్యవతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి పట్టణంలోని మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో 7వ వార్డ్ లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులు జోరందుకున్నాయి. ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే సహకారంతో ఎల్లారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి మత్తమాల భాగ్యవతి, ప్రశాంత్ గౌడ్ ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నారు.





# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో పోరాడుతోంది.

**ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాలపై నిఘా అవసరం.**

**దీూాలు ప్రజాస్వామ్యానికి తొలి రక్షణ కవచాలు.**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాపాడుకోవడం ప్రస్తుతం అతిపెద్ద సవాల్‌గా మారిందని, ఓటర్ల జాబితాల విషయంలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలకు తావులేకుండా ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు. సోమేశ్వర కళ్యాణ మండపం లో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా శిబిరంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎన్నికల సంఘం చేపడుతున్న ాూ×= ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బూత్ స్థాయి నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ ఎన్నికల్లో ప్రజా మద్దతు కంటే ఓటర్ల జాబితాలపై ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా ఎన్నికల ప్రక్రియలో సందేహాలు సృష్టించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. “ఒక అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో లేకపోవడం అంటే అతని రాజ్యాంగ హక్కును హరించినట్లే. అందుకే ప్రతి దీూా తన పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సంప్రదించి ఓటర్ల వివరాలను పరిశీలించాలి. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి” అని ఎంపీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ మరింత కీలకంగా మారనున్న నేపథ్యంలో డోర్ టు డోర్ కార్యక్రమాలు చేపట్టాలని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, తొలగించబడిన పేర్ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమేనని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడటమే తమ బాధ్యత అని అన్నారు. బూత్ స్థాయిలో బలమైన వ్యవస్థ ఉంటేనే పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, ఓటర్ల జాబితాలపై కూడా కార్యకర్తలు నిరంతరం పని చేయాలని సూచించారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావాలని కోరారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని ఎంపీ తెలిపారు. “ఓటర్ల జాబితా సక్రమంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రతి ఓటును కాపాడుకోవడం ద్వారా ప్రజల స్వరాన్ని బలపరచాలి” అని డాక్టర్ కడియం కావ్య అన్నారు. అనంతరం బూత్ లెవల్ ఏజెంట్ల కోసం రూపొందించిన ‘సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్’ను ఆవిష్కరించి నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనివాస్, బూత్ లెవల్ ఏజెంట్స్ ట్రైనర్ కోటేశ్వరరావు, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు అయూబ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రవణ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్లు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్, టీజేఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**పెండింగ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో విద్యార్థులకు, యాజమాన్యాలకు తప్పని ఇబ్బందులు**

**కోర్సులు పూర్తి అయిన సర్టిఫికెట్లు పొందలేక పోతున్న విద్యార్థులు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ తెలుగునాడు విద్యార్థి సమైక్య (టిఎన్ఎస్ఎఫ్), తెలంగాణ జన సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఫీజు బకాయిలు రాకపోవడంతో వివిధ కోర్సులు పూర్తి అయినప్పటికీ కళాశాలల నుండి వారి యొక్క సర్టిఫికెట్లను పొందలేకపోతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నో సందర్భాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలను విడుదల చేస్తానని తెలియజేయడం జరిగిందని, స్వయంగా నాడు విద్యార్థి సంఘాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగిందని ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేసి న్యాయం చేయాలని అన్నారు.

# గ్రామసభలో సైబర్ నేరాలు, సామాజిక అంశాలు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సైబర్ నేరాలు, సామాజిక అంశాలు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు లేదా ఇతర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు ఎవరూ ఫోన్ ద్వారా ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు అడగరని, అలాంటి వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని అవగాహన కల్పించారు.

అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు సూచించారు.

పోలీస్ కళాబృందం ఇన్‌ఛార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి వారి బృందం మాటలు, పాటల రూపంలో సైబర్ నేరాలు, సామాజిక బాధ్యతలు మరియు రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, షీ టీమ్ మహిళా పోలీస్ కానిస్టేబుల్ శ్రీమతి సౌజన్య, గ్రామ సర్పంచ్ మాదుగుల వాణి-వాసు, ఉప సర్పంచ్ ప్రకాష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.








# మద్యం తాగి డ్రైవ్ చేస్తే భవిష్యత్తే ప్రమాదం











**ఒక్క క్షణం అజాగ్రత్త. జీవితాంతం విషాదం**

**మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే జిల్లా కామారెడ్డి పోలీసుల కఠిన చర్యలు**

**ఒక్క తప్పు ఎన్నో ప్రాణాలకు ముప్పు!**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి చర్యలను ఏ విధంగానూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 62 మంది వాహనదారులకు కోర్టు శిక్షలు విధించబడినవి. వీరిపై మొత్తం 73,500/- జరిమానా విధించబడింది. అదేవిధంగా, మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించినందుకు 8 మందికి ఒక రోజు జైలు శిక్ష, 1 వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష, 1 వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ,

“ప్రతిరోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ కుటుంబ సభ్యులు చెప్పే ‘జాగ్రత్తగా వెళ్లండి’ అనే మాటలో, మీరు క్షేమంగా తిరిగి రావాలనే ప్రేమ మరియు ఆరాటం దాగి ఉంటుంది. కానీ రోడ్డుపై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ ఎదురుచూపులను శాశ్వత విషాదంగా మార్చివేస్తుంది. రోడ్డు ప్రమాదం అంటే కేవలం వార్త కాదు. అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, కుటుంబానికి తీరని వేదన. మీ క్షణిక ఆనందం కోసం మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదు. అంతేకాకుండా ఇది మీ భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలు మరియు సామాజిక గౌరవంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మద్యం సేవించినప్పుడు స్వయంగా వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజల ప్రాణ రక్షణే మా ప్రధాన లక్ష్యం. మీ ప్రయాణం సురక్షితంగా సాగి, మీరు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భూపాలపల్లి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు..

**జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా “హస్త” వ్యస్తం గా ఉది.**

**సింగరేణి వారసత్వ ఉద్యోగాలు అటకేక్కాయి...**

**రేవంత్ రెడ్డి హైడ్రాకీ హిట్లర్ ఆదర్శం అనడం సిగ్గు చేటు..**

**ఇండస్ట్రీయల్ పార్క్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ శిలాఫలకాలకే పరిమితమా...?**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 8, నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విలేకర్లతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి మాటాలుగా గెలిచిన నాయకులు జిల్లా అభివృద్ధిని మర్చిపోయారు. గెలిచిన ఎమ్మెల్యే, ఈ జిల్లా నుండి రాష్ట్రాన్నికి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారు వ్యక్తిగత అభివృద్ధి తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇంక్లైన్ వరకు




మరియు అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణాకాలని వరకు మంజూరు చేసిన నిధులను అప్పలంగా ఆయన సొంత ఊరికి పట్టుకెళ్లారు. ఇప్పటి వరకు కొత్త నిధులు రాలేదు. సింగరేణి డిస్మిస్ కార్మికులను విధులోకి తీసుకోకుండా వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడుతున్నారు. ఎంక్వయిరీ పేరుతో వారి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి నిసిగ్గుగా హైడ్రాకు ఆదర్శం హిట్లర్ అనిచెప్పడం దుర్మార్గం. హైడ్రా పేరుతో కూల్చివేతలు మొదలుపెట్టి పేద ప్రజలను నడి రోడ్డుపై పడేలా చేసిన రేవంత్ రెడ్డికి వాళ్ళ ఊసురు కొట్టుకుంటుంది అని హెచ్చరించారు. అదే విధంగా దేవాలయం పై కాంగ్రెస్ నాయకుల రాజకీయం ఏంది అని ప్రశ్నించారు. హైకోర్టు క్లియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ ఆలయ నిర్మాణ పనులు అడ్డుకోవడం నిజంగా సిగ్గుమాలిన పని అని అన్నారు. అధికారుల మరియు